LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో వింటర్ ఆఫర్

- వెజిటేరియన్ మీల్స్ (మధ్యాహ్నం మాత్రమే) Rs. 45/-
- అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ కలవు.
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టార్క్‌లతో కలిపి).

Phones : 317777 -10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామనాయుడు సంపుటి : 73 సంచిక : 37 13.9.2002 శుక్రవారం 12 పేజీలు వెలిప్రతి : రూ.3.00లు దీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

నగుబాట్లకు ప్రతిగా తిరుగుబాట్లు!

మొన్న జరిపిన మంత్రివర్గ విస్తరణ ముఖ్యమంత్రికి పెద్ద తలనొప్పినే కొని తెస్తున్నది. కేవలం ఖాళీలు నింపడానికి, ముగ్గురిని మాత్రమే క్యాబినెట్లోకి తీసుకొని ఇప్పటికింతే అని సరిపెట్టేశాడు ముఖ్యమంత్రి. ఒక హత్యకేసులో అనుమానితుడిగా పోలీసు రికార్డులకెక్కిన సుద్దాల దేవయ్య; స్టేషనరీ కుంభకోణానికి నైతిక బాధ్యత వహించిన పోచారం శ్రీనివాస రెడ్డి; అకాల మరణానికి గురైన కరణం రామచంద్రరావుల స్థానాలను-సినీ నటుడు బాబుమోహన్, ముత్యంరెడ్డి, నేరెళ్ల ఆంజనేయులతో భర్తీ చేశారాయన.

ఇందుకోసమే అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ కార్యక్రమమే అవసరం లేదనడం నిజం. చంద్రబాబు తల పెట్టినది - మొత్తం మంత్రి వర్గంలో సమూల ప్రక్షాళన. ఆయన మంత్రి వర్గంలోని పలువురు మంత్రులు తెలిసో తెలియకో అవినీతి ఊబిలో కూరుక పోయారు. ఆ కథలన్నీ రోజుకొకటిగా వెల్లడై ప్రజలకు చక్కటి వినోద కాలక్షేపం కల్గుతున్నది. కాంగ్రెస్ వాదులు వీటి ఆధారంగా పెద్దఎత్తున చేపట్టిన ప్రచారోద్యమం పార్టీ పరువుతీస్తున్నది. అందువల్ల అవినీతి ఆరోపణలు వున్న ఒకరిద్దరు మంత్రులను వూడబెరికి, తాను సచ్చీలుడినని, అవినీతి ఎంత మాత్రం క్షమించనని ప్రజలకు ఒక సందేశంవలే ఇవ్వాలని భావించాడు ముఖ్యమంత్రి. పనిలో పనిగా ఒకరిద్దరు అసమర్థ మంత్రులకు కూడా ఉద్వాసన పలకాలని తలపెట్టారు. ఈ మేరకు ఈనాడు అధినేత రామోజీ రావు అనుమతికూడా తీసుకున్నాడని వినికిడి. సోమవారం రాత్రి వీరిద్దరిమధ్య సుధీర్ఘంగా జరిగిన ఒక రహస్య సమావేశం ఇందుకోసమేనని పరిశీలకుల ఊహ. ఈ ఆలోచనలన్నీ కార్యరూపం ధరించి వుంటే మంత్రివర్గ విస్తరణ, చాలా భారీస్థాయిలో వుండేది.


కాని జరిగింది అందుకు పూర్తి విరుద్ధం; కొండంత రాగం తీసి కొసన తుమ్మెదపదం పాడేశాడు ముఖ్యమంత్రి. పాపం ఆయన మాత్రం ఏమిచేస్తాడు? పార్టీ సీనియర్ నేతలెవరూ ఆయన ఆలోచనలతో ఏకీభవించలేదు. ఉన్న మంత్రులను వూడ బెరకడానికి ఇది సరైన తరుణం కాదని వారు అడ్డం తిరిగారు. అసలే పనికి ఆహారం అవినీతి ఆరోపణలతో రాష్ట్రం అట్టుడికి పోతున్నప్పుడు అవినీతి పేరుతో మంత్రులను తొలగిస్తే- అవన్నీ నిజమని మనకు మనమే అంగీకరించినట్లవుతుందన్నది వారి వాదన. కొందరిని బలి పశువులను చేయడం వల్ల పార్టీప్రతిష్ట పెరగడం మాట అటుంచి, మరింత భ్రష్టుపట్టి పోతామని; కాంగ్రెస్ నిర్వహిస్తున్న అవినీతి ఆరోపణల వారికథా కాలక్షేపం పట్ల జనం ఆకర్షితులౌతున్నారని సీనియర్లం దరూ గగ్గోలు పెట్టడంతో ముఖ్యమంత్రి వెనక్కు తగ్గవలసి వచ్చింది.

గత మంత్రివర్గ విస్తరణ సమయంలో పార్టీలోని అన్నివర్గాల వారిని, అన్నిస్థాయిల వారిని పిల్చి చర్చలు జరిపిన ముఖ్యమంత్రి ఈసారి మాత్రం సీనియర్లకు మాత్రమే పరిమితం చేశాడు- సంప్రదింపుల పర్వం. సోమ, మంగళ వారాలు రెండు రోజులు ఆయన ఇంటి దరిదాపులకు కూడా తెలుగు నేతలను రానివ్వలేదు. మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా 400 మీటర్ల దూరంలోనే నిలేసి, సిఎంగారు ఎవరినీ రానివ్వవద్దన్నారని మర్యాదగా చెప్పి వెనక్కు పంపించారు పోలీసులు.

విస్తరణ అంటే సులభంగా జరిగిపోయేది కాదని, దాని తర్వాతి రాజకీయ ప్రకంపనాలు మాత్రం తెలుగుదేశం పార్టీని, ముఖ్యమంత్రిని వణికింప చేస్తున్నాయి ఇప్పుడు. మూడేళ్లనుంచి మంత్రి పదవికోసం చకోర పక్షులవలే ఎదురు చూస్తున్న ఎమ్మెల్యేలలో ఈ విస్తరణ కల్గించిన నిరాశ అంతా ఇంతా కాదు. ఎన్నికలకు ఇక పెద్ద సమయం లేదు కాబట్టి మరొకసారి మంత్రివర్గంలో మార్పులు వుండబోవని; ఇక తమకు ఆ భాగ్యం లేనట్లేనని తేలిపోవడంతో వారిలో వుక్రోషం ఆగడంలేదు. సాధారణంగా ప్రతి మంత్రివర్గ విస్తరణ సమయంలోనూ కొందరు ఎమ్మెల్యేలు అలుకపాన్పు ఎక్కడం; అసమ్మతి చెలరేగడం; ఆ తరువాత అంతా సర్దుక పోవడం తెలుగుదేశంలో అలవాటే. కాని ఈసారి పరిస్థితి అందుకు విరుద్ధంగా వుంది. ఎప్పటికప్పుడు ఆశలు కల్పించి పదవీ తాయిలం చేతికి అందించినట్లే భ్రమింప చేసి, వూరించి, వుడికించడం తమ పార్టీ నేతకు అలవాటై పోయిందని; ఇక ఆ ఆశలు నెరవేరే అవకాశమే లేదని; ప్రతిసారి ఇట్లా తమ పేర్లు రావడం, చివరలో తొలగించడం వల్ల కార్యకర్తల ముందు నగుబాట్ల పాలవుతున్నామని వీరి ఆవేదన.

ప్రతిసారి తాము పదవులు అడగడం, ఆయన ఎగనామం పెట్టడం, తాము

తరువ 7వ పేజీలో



నింగికి దూసుకెళ్లే ముందు లాంచింగ్ ప్యాడ్ వద్ద సిద్ధంగా వున్న పిఎస్ఎల్వి - సి4

ఆరువేల సెల్ ఫోన్లు

తెలుగుదేశం పార్టీ ఒక్కసారి ఆరు వేల సెల్‌ఫోన్లు కొనుగోలు చేసింది; ముఖ్యమంత్రి నుంచి మండల స్థాయి నేత వరకు వీటిని పంచి పెట్టబోతున్నారు. గ్రూప్ డయిలింగ్ అనే పాకేజి క్రింద వీటిని తీసుకున్నారు. అందువల్ల ఈ ఆరు వేల మంది ఒకరితో ఒకరు మాట్లాడేటప్పుడు ఎటువంటి ఛార్జీ పడదు. ఒక్కొక్కదానికి పధ్నాలుగు వందల రూపాయల లెక్కన నెలకు 82లక్షల రూపాయల బాడుగ మాత్రం కట్టాలి. అంటే ఏడాదికి దాదాపు 10కోట్ల రూపాయలు. పార్టీ వ్యవహారాలు మాట్లాడడానికి ఈ పద్ధతిలో సులువుగా వుంటుందని వీటిని కొన్నారట. అవినీతి అంటేనే తాను ఆమడ దూరం అని చెప్పే ముఖ్యమంత్రి ఇంత డబ్బు ఎట్లా తగులబెడుతున్నాడో మరి. బహుశా నారావారి పల్లెల్లో ఆయనకున్న నాలుగెకరాలలో బంగారు గనులు ఏమైనా పడ్డాయేమో మనకేమి తెలుసు.

పి.సి.సి నేతకు ఊపిరి!

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణరావు గారికి పదవీ వూపిరి నిల్చింది. చివరి క్షణాలలో ఆక్సిజన్ పెట్టి రోగిని బ్రతికించినట్లుగా ఆయన పదవీ ఆయుష్షును మరికొంత కాలం పొడిగించారు ఢిల్లీ పెద్దలు. ఆయన ప్రాణదాత - సిఎల్పీ నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి కావడం గమనార్హం. పిసిసి నేతృత్వాన్ని సత్యనారాయణ రావు నుంచి తప్పించి వేరొకరికి కట్టబెట్టాలన్న నిర్ణయం ఎప్పుడో జరిగిపోయింది. ప్రత్యామ్నాయ నేత కోసం ఢిల్లీ పెద్దలు వలవేసి గాలింపు జరుపుతూ వుండినారు. అయితే ఈ మార్పు తన కాళ్ల క్రింద నీళ్లు తెచ్చేట్లు వుందని అనుమానపడిన రాజశేఖరరెడ్డి గారు సిరికిన్ చెప్పడన్నట్లుగా ఢిల్లీ విమానం ఎక్కి, వాయిలార్ రవి నుంచి సోనియాగాంధీ వరకు అందరినీ పప్పించి ఇప్పట్లో మార్పు లేకుండా చేసుకొని వచ్చారు. సీనియర్ నేత నేదురుమల్లి జనార్ధనరెడ్డి మీద పిసిసి భారం మోపాలని కేంద్ర నాయకత్వం ఆలోచిస్తున్నదన్న వార్తలు ఆయనను కలవర పరిచాయి. ఎన్నికల సమయంలో జనార్ధనరెడ్డి వంటి వారు పెత్తనంలో వుంటే టిక్కెట్ల దగ్గర ఇబ్బందే కాకుండా, ఒకవేళ గెలుపు వస్తే ముఖ్యమంత్రి పదవికి కూడా పోటీ ఏర్పడుతుందన్న నిజం ఆయనకు బాగా తెలుసు. అంతకంటే ముందు - పిసిసి రెడ్డి కులస్తులకు ఇచ్చారు కాబట్టి సిఎల్పీ ఇతరులకు ఇవ్వాలన్న డిమాండ్ బయలుదేరే అవకాశం వుంది. అదే జరిగితే వున్నది, వుంచుకున్నది కూడా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. దానితో రాజశేఖరరెడ్డి గారు సత్యనారాయణరావు గారితో రాజీపడి ప్రస్తుతానికి ఆయన వుండడమే క్షేమమన్న నిర్ణయానికి వచ్చారని పరిశీలకుల విశ్లేషణ. నిజానికి అందరికంటే ముందుగా పిసిసి మార్పు ప్రతిపాదన తెచ్చిన వాడు ఆయనే.

అయితే ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. ఎన్నికలకు ముందుగా పిసిసి నిర్వహణను సమర్థులైన వారికి ఇవ్వకుంటే పార్టీ నష్టపోతుందన్న అభిప్రాయం ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కూడా బలీయంగా వుంది. సత్యనారాయణరావుకు పార్టీని ఎన్నికలలో గెలిపించేటంత స్థోమత లేదన్న విషయం అందరికీ తెలుసు.

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ & పి.జి.కాలేజ్

(AFFILIATED TO S.V. UNIVERSITY, TIRUPATHI)

4వ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన, V.R.C. దగ్గర, నెల్లూరు - 3. ఫోన్స్: 332035, 332036 (రె), 336579 (రె)

P.G. SPOT ADMISSIONS

S.V.U. CET - 2002లో అర్హత పొందిన విద్యార్థులకు క్రింది కోర్సుల యందు అడ్మిషన్లు జరుగుచున్నవి.

మీ కిష్టమైన కోర్సుల వివరములు

1. M.Sc., (Computer Science) 2. M.Sc., (Mathematics)

అడ్మిషన్లు పొందగోరు విద్యార్థులు 12.9.2002తేదిన ఉదయం 9.00 గంటలకు Sreenivasa Auditorium, S.V.U. Campus, Tirupathi నందు సంప్రదించగలరు.

గమనిక: మా కళాశాలలో Silding ద్వారా చేరగోరు విద్యార్థులు పై అడ్రస్ నందు సంప్రదించవలయు.

మీలక్ష్మి విద్యాసంస్థలు: ప్రిన్సిపాల్, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ & పి.జి.కాలేజ్

చందమామకు చేరువైన రోదసీ పరిజ్ఞానం

శ్రీహరికోట రాకెట్ కేంద్రం మరొక సారి భారతీయ కాస్త పటిమను దిగంతాలకు వ్యాప్తి చేసింది. పూర్తిగా మన దేశంలో తయారైన మెట్‌శాట్ ఉపగ్రహాన్ని, పూర్తిగా మన దేశంలోనే తయారైన రోదసీ శకటం - పిఎస్‌ఎల్‌వి ద్వారా అంతరిక్షంలోకి పంపారు - నిన్న మధ్యాహ్నం. శ్రీహరికోట నుంచి కొన్ని దశాబ్దాలుగా రాకెట్లు ఆకాశంలోకి రివ్వున దూసుక వెళ్లడం మనం చూస్తూనే వున్నాము. అయితే ఇంత వరకు పంపిన రాకెట్లకు దీనికి ఎంతో తేడా వుంది.

ఆకాశంలో ఉపగ్రహాలను రెండు వేరు వేరు కక్ష్యలలో ప్రవేశపెడతారు. మొదటిది - పోలార్ కక్ష్య; ఇది భూమికి వెయ్యి మైళ్ల లోపు దూరంలో వుంటుంది. రెండవది - జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్; ఇది భూమికి 36వేల కిలోమీటర్ల వరకు వెళ్తుంది. ఇంత వరకు మనరాకెట్ ద్వారా పంపిన ఉపగ్రహాలన్నీ పోలార్ ఆర్బిట్ వరకే పరిమితమయ్యాయి. అమెరికా, రష్యా, ఫ్రాన్సు, జపాన్, చైనా దేశాలకు మాత్రమే జియో స్టేషనరీ కక్ష్యలో ఉపగ్రహాలు ప్రవేశపెట్టి సామర్థ్యం వుంది. దీన్ని మన స్వంతం చేసుకోవడం కోసం మన శాస్త్రవేత్తలు ఎంతో కాలం నుంచి కఠోర దీక్షతో పని చేస్తున్నారు. వారి ప్రయత్నాలకు అమెరికా కల్పించిన ఆటంకాలు అన్నిన్ని కావు. ఇందుకవసరమైన ప్రత్యేక రకం ఇంజన్ల అమ్మకానికి రష్యా ముందుకు వస్తే - వారిని అడ్డం కొట్టింది అమెరికా; ప్రపంచ మార్కెట్‌లో దొరికే ఇతరత్రా సాంకేతిక పరికరాలను కూడా మనకు అమ్మకుండా ఆంక్షలు విధించింది. దానితో ఈ రోదసీ శకటం తయారీకి అవసరమైన ప్రతి చిన్న, పెద్ద వస్తువును, పరికరాన్ని మన దేశంలోనే తయారు చేసుకోవాల్సి వచ్చింది. ఆ సాంకేతిక పరిజ్ఞానం మనకు లేకుండే - దిగువ స్థాయి నుంచి పరిశోధన ప్రారంభించి, కనిపెట్టడం తప్ప వేరే మార్గం లేదు. అయినప్పటికీ మన శాస్త్రవేత్తలు నిరాశ చెందలేదు; నిరాశపడిపోలేదు. కొంత ఆలస్యంగానే అయినా ఆ పరిజ్ఞానాన్ని సాధించారు; విజయవంతంగా ప్రయోగించారు. యావత్ ప్రపంచం నివ్వెరాశ్చర్యంతో నిక్కి చూస్తుండగా, నిప్పులు చిమ్ముకుంటూ నింగికి ఎగసి నిన్నటి పిఎస్‌ఎల్‌వి రోదసీ శకటం - భారత రోదసీ పరిజ్ఞానాన్ని చందమామకు దగ్గర చేసింది. అయితే ఇక నుంచి మనం కూడా అమెరికా, రష్యా వలే చంద్ర గ్రహంపై పరిశోధనలకు ఉపగ్రహాలను పంపవచ్చు అన్నమాట. ఈ గొప్ప మాకు సాధ్యమని విర్రవీగే అగ్రరాజ్యాలు ఇక నుంచి మన శాస్త్రవేత్తల ఘనతను అంగీకరించి, వారి సరసన మనకు స్థానం వేయక తప్పదన్నమాట. యావత్ భారత జాతి గర్వంతో పొంగి పొవాల్సిన శుభ సంఘటన ఇది.



పిఎస్‌ఎల్‌వి - సి4 రాకెట్ ద్వారా ప్రయోగించిన మెట్‌శాట్ ఉపగ్రహాన్ని విడిగా చూడవచ్చు.

146 అడుగుల ఎత్తు, 295 టన్నుల బరువు కల్గిన ఈ రోదసీ శకటం - అంతరిక్ష ప్రయాణానికి తీసుకున్న సమయం కేవలం - 1211 సెకండ్లు మాత్రమే. (ఇరవై నిముషాలు) ఈ స్వల్ప వ్యవధిలో ఇది తనతో తీసుక వెళ్లిన ఉపగ్రహాన్ని నిర్ణయించిన కక్ష్యలో క్షేమంగా వదలి పెట్టింది. ఆ ఉపగ్రహం ప్రతి 10 గంటలా 30 నిముషాలకు ఒకసారి భూమి చుట్టూ తిరుగుతూ, వాతావరణ మార్పులను కనిపెట్టి, ఫోటోలు తీసి పంపుతుంది. ఇట్లా తిరిగే చుట్టుదు ఈ ఉపగ్రహం ఒక కోణంలో భూమికి 258 కిలోమీటర్ల దూరంలోనూ, మరొక కోణంలో 36వేల కిలోమీటర్ల దూరంలోనూ వెళ్తుంది. ఒక కోడిగుడ్డు ఆకారంలో ప్రదక్షిణ జరగడం వల్ల ఈ దూరం వ్యత్యాసం సంభవిస్తున్నది.

ఈ మెట్‌శాట్ ఉపగ్రహం కూడా రోదసి రంగంలో మనల్ని అగ్ర రాజ్యాల సరసన స్థానం కల్పించేది కావడం గమనార్హం. ఇంత కాలం మనం పంపుతున్న ఉపగ్రహాలు ఐటు టెలికమ్యూనికేషన్ అవసరాలు, అటు టెలివిజన్ ప్రసారాలతో పాటుగా వాతావరణ వివరాలు కూడా సేకరిస్తున్నాయి. అయితే ఇది కేవలం వాతావరణ సమాచారం కోసం రూపొందించినది. అగ్రరాజ్యాలు నాలుగింటికి తప్ప ఇట్లా ప్రత్యేక వాతా వరణ ఉపగ్రహం మరెవరికీ లేదు. ఇప్పుడు మనమా ఘనతను స్వంతం చేసుకొన్నాము. భూ ఉపరితలాన్ని కంటి చూపుకు కన్పించే రీతిలో, థర్మల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ రూపంలో , నీటి ఆవిరి పొరల కోణంలో అధ్యయనం చేయగల్గిన అత్యాధునిక, సునిశిత పరికరాలు అమర్చారు ఇందులో. ఆ అధ్యయనాన్ని ఫోటోల రూపంలో అందించడానికి ఎంతో సున్నితం, శక్తివంతం అయిన కెమరాలను అమర్చారు. ఇవన్నీ పని చేయడానికి అవసరమైన 550వాట్ల విద్యుత్‌ను సౌరశక్తి ద్వారా తనకు తానుగా ఉత్పత్తి చేసుకొంటుంది ఇది. అంతరిక్షంలో కనీసం 15ఏళ్ల పాటు నిరంతరాయంగా తిరుగుతూ, సేవలు అందించగలదని అంచనా. ఇప్పటి వరకు పంపుతున్న ఉపగ్రహాలు టెలికమ్యూనికేషన్ విధి కూడా నిర్వర్తించాల్సి కాబట్టి, ఆరేడేళ్లకు మించి పని చేయడం లేదు.

జియోస్టేషనరీ కక్ష్యలోకి ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శించిన ఈ ప్రయోగంలో ఆ విషయానికి పెద్దగా ప్రాచుర్యం ఇవ్వలేదు ఎందువల్లనో శాస్త్రవేత్తలు. వాతావరణ అధ్యయానికి ప్రత్యేక ఉపగ్రహాన్ని వినియోగించడం, దాన్ని రోదసిలో ప్రవేశపెట్టడాలను మాత్రమే ప్రస్తావించారు. దీని వెనుక రక్షణ, అమెరికా ఆంక్షల పరమైన రహస్యం ఏది దాగి వుందో మనకు తెలియదు కాని, జిఎస్‌ఎల్‌వి రాకెట్ ప్రయోగం ద్వారా జరపవలసిన జియోస్టేషనరీ కక్ష్యకు ప్రయాణం పిఎస్‌ఎల్‌వి ద్వారానే గుట్టుగా చేసిపారేశారు ఇప్పుడు. జిఎస్‌ఎల్‌వి రాకెట్‌లో రష్యా నుంచి తెప్పించిన క్రయోజనిక్ ఇంజన్లు వాడవల్సి వుంది. ఇప్పుడు వాడింది క్రయోజనిక్ ఇంజన్ అవునో కాదో మనకు తెలియదు కాని, దాని సామర్థ్యం కూడా అంతకు తక్కువైనదేమీ కాదని అర్థం

తరువాత 7వ పేజీలో

INTER FAIL అయినా EAMCET!

INTER నందు FAIL అయిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా EAMCET నందు తగు శిక్షణ ఇచ్చి మంచి ర్యాంకుతో పాటు మరియు FAIL అయిన SUBJECTS నందు GUARANTEE గా PASS అయ్యేటట్లు శిక్షణ ఇవ్వబడును. INTERMEDIATE లో మరలా FAIL అయిన యెడల COACHING FEES పూర్తిగా ఫీజు వాపస్ చేయబడును

16.9.2002వ బ్యాచ్ ప్రారంభం

ఫెయిల్ అయిన సబ్జెక్ట్ నందు ప్రతి రోజు EXAMINATION నిర్వహించబడును

బాల బాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి కలదు

B.N.REDDY

EAMCET COACHING CENTER

మునుకా సర్కిల్ హోమ్ దగ్గర, రామలింగాపురం, నెల్లూరు 3.

Ph: 617486. Cell No.: 98484 - 42505

నగుగుడు

* మద్యంపై ఆదాల ప్రభాకరరెడ్డి ప్రతిన
* తెలుగు మంత్రిత్వాలు శాపాలే తప్ప వరం కాదు
* లేని అవార్డు కోసం ఎందుకమ్మా తాపత్రయం?

మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి గారు ఉన్నట్టుండి ఒక ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. తన అల్లూరు నియోజక వర్గంలో బెల్టుషాపులనబడే అక్రమ బ్రాందీ షాపులన్నింటిని ఈ నెలాఖరు లోపల తొలగించాలని హెచ్చరిక జారీ చేశారాయన. అక్టోబర్ 1తేది తర్వాత ఎక్కడ బెల్టుషాపు కన్పించినా, ఆ ప్రాంతం మహిళలను సమీకరించి, వాటిపై దాడి చేసి, బలవంతంగానైనా మూయించి వేస్తానని ప్రకటించారాయన.

ప్రభాకరరెడ్డి నుంచి ఇటువంటి ప్రకటన వెలువడడం నిజంగా ఆశ్చర్యకరమే. ఏదో ఆషామాషీ కాకుండా, తీవ్రమైన ఆలోచన చేసి మరీ ఇందుకు పూనుకున్నట్లున్నారాయన. ఇందుకు ఆయన చెప్పే కారణం కూడా ఎవరూ అభ్యంతర పెట్టలేనిది. నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాము; కోట్లాది రూపాయల పెట్టుబడితో వివిధ పథకాలు అమలు చేస్తున్నాము. కాని వాటి ఫలం పేద ప్రజల జీవిత ప్రమాణాలు పెంచేందుకు ఎంతమాత్రం ఉపయోగపడడం లేదు. బెల్ట్ షాపుల పేరిట ఊరూరా, ఊర్లలో వీధి వీధినా బ్రాందీ అంగళ్లు తెరిచి, చవకబారు మద్యం వరదవలే పారుతుండడంతో రోజంతా కష్టపడి సంపాదించిన కూలి డబ్బు వాటికి అర్పించేస్తున్నారు పేద ప్రజలు. దీనివల్ల చాలా ఇళ్లలో అశాంతి, ఆకలి పెరిగి పోతున్నాయి. మహిళలకు కడుపు నిండా తిండి మాత్రమే కాదు, మనశ్శాంతి కూడా లోపిస్తున్నది. తాగుడుకు బానిసలైన వారి ఇళ్లలో మహిళలు పడుతున్న బాధలు చూస్తుంటే కళ్లనీరు తిరుగుతున్నాయి. అందువల్లే నా నియోజకవర్గ పరిధిలో ఈ మహమ్మారిని నిర్మూలించడానికి ప్రయత్నం ప్రారంభించాను. లైసెన్సు కల్గిన అంగళ్లు ప్రభుత్వ అనుమతితో నడిచేవి కాబట్టి, వాటి జోలికి వెళ్లం. కాని అక్రమంగా వూరూరా వెలసిన బెల్ట్ షాపులను మాత్రం ఇక ఎంత మాత్రం అనుమతించేది లేదు. ఇళ్లకు దగ్గరగా మందు దొరుకుతున్నందు వల్ల చాలా మంది దీనికి బానిసలై పోతున్నారు; దాని లభ్యత తగ్గితే వారిలో కొందరైనా ఆ అలవాటును మానుకుంటారు. కనీసం ఆ కొందరి ఇళ్లలోనైనా పరిస్థితి బాగు పడుతుంది - అన్నది ప్రభాకరెడ్డి వాదన.

రాజకీయవాదులు, అందులోనూ తెలుగుదేశం నేతలు మద్యపాన మహమ్మారి నిర్మూలనకు నడుం కడతాం అనడం సంచలనం కల్గించే విషయమే. కోడలు కొడుకును కంటానంటే వద్దనే అత్తలు వుండనట్లే, మద్య వ్యసన నిర్మూలనకు పాటుపడతామని ముందుకు వస్తే వద్దనే వారెవరూ వుండరు. అయితే ఈ తలంపు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా నిజంగా ఆచరణలో ప్రదర్శిస్తే ప్రభాకరరెడ్డికి వెయ్యి దండాలు చెప్తారు గ్రామీణ మహిళలు. వూరూరా ఎంతో చైతన్యవంతంగా పని చేస్తున్న పొదుపులక్ష్మి సంఘాల మహిళలను కూడగట్టి, వారికి ప్రోత్సాహం కల్గిస్తే ఇది ఆచరణ సాధ్యం కాని ప్రయత్నమేమీ కాదు. ప్రభాకరరెడ్డికి బిస్ట్ ఆఫ్ లక్.

***

తెలుగుదేశం మంత్రి పదవులు మరీ తుమ్మితే ఊడే ముక్కు చందాన తయారైనట్లున్నాయి. ఎప్పుడు వుంటాయో, ఎప్పుడు వూడతాయో తెలియని సందిగ్ధస్థితిలో పెట్టి చంపుతున్నాయి.

ఈ వారంలో జరిగిన మంత్రి వర్గ విస్తరణ ఈ దుస్థితికి అద్దం పట్టింది. మంత్రివర్గంలో మార్పులు అనగానే మన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలో మానసిక ప్రకంపనలు మొదలై పోయాయి. ఆయన మంత్రి అయితే నిండా ఆరు నెలలు కూడా కాలేదు. కానీ ఆయన్ను తీసిపారేస్తున్నారన్న ప్రచారం జోరుగా మొదలయ్యింది; దిన పత్రికలు రకరకాల కథలు, వూహాగానాలు ప్రచురించాయి; ఆయన్ను తీసి, ఫలాని వారిని మంత్రి వర్గంలోకి తీసుకొంటున్నారని కూడా వార్తలు వ్రాశాయి. వాటిని చదివి, అందులో నిజమెంతో, అబద్ధమెంతో తెలియక తెలుగుదేశం వాదులంతా సీరియస్ చర్చలలో మునిగిపోయారు. ఎవరికీ నచ్చిన వాదనలు వారివి. వాటితో మరింత విస్తృత ప్రచారం, మరింత

డోలేంద్ర

అయోమయం.

కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ మంత్రులు మారుతూ వుండేవారు; కాని ఆ మార్పులకు ఒక కారణం, ఒక రాజకీయ పథకం వుండేవి. తెలుగుదేశంలో అవేవీ లేవు. చంద్రబాబు వుండమంటే వుండాలి, పొమ్మంటే పోవాలి. మంత్రిత్వంలో వుండే వ్యక్తి ఎంత శక్తిమంతుడైనా, అసమర్థుడైనా, అసమర్థుడైనా, ఆసక్తిపరుడైనా ఒకటే. మంత్రులు కేవలం ఉత్సవవిగ్రహాలుగా మిగిలిపోతున్నారు. మంత్రిత్వంలోని మాధుర్యం మసకబారి పోతున్నది. పైకి మేక పోతు బింకమే తప్ప, మంత్రులకు అధికారాలు కూడా దాదాపు శూన్యం. జిల్లాలో ఎమ్మెల్యేలు గీసిన గిరి దాటే సాహసం ఎవరూ చేయలేరు; హైదరాబాద్‌లో ఒక్క అధికారి కూడా ముఖ్యమంత్రి మాట తప్ప మంత్రి మాట వినడు. మామూలు ఫైళ్ల విషయంలో కూడా కొందరు అధికారులు ముఖ్యమంత్రి పేరు చెప్పి, మంత్రులను బెదరగొట్టి, తమ చిత్తం వచ్చిన రీతిలో వ్రాసుకుంటున్నారు. వచ్చే నాలుగు రూకలు వారే సర్దేసుకుంటున్నారు. హైదరాబాద్‌లో వుంటే చేయడానికి పని లేక, జిల్లాలకు వెళ్తే ఎమ్మెల్యేల అహంకారం భరించలేక మధనపడి పోతున్నారు పాపం మంత్రులు. మన చంద్రమోహన్‌రెడ్డిని చూస్తే చాలు - తెలుగు

తరువాయి 8వ పేజీలో

కరవు సాయం అంటే ఏమిటి? ఎందుకు?

ప్రకృతి ప్రతీకారాలు వచ్చినప్పుడల్లా కేంద్రాన్ని సాయం అడగడం, వారు పరిశీలక బృందాలనుపంపి, అడిగినదానిలో పదోవంతో, పాతిక వంతో యివ్వడం ఆనవాయితి. ఈసారి కూడా మన రాష్ట్రప్రభుత్వం కరవు సహాయంగా 2200కోట్ల రూపాయలు, 25లక్షల టన్నుల బియ్యం అడిగింది. ప్రతిఏటా ఈ తంతు మామూలే. ఒక ఏడాది కరవు, మరొక ఏడాది తుఫాను. ఇవేవి లేకుంటే వరదలు; సాయం కోరేందుకు ఎప్పుడూ ఏదో ఒక కారణం లభిస్తూనే వుంటుంది. వీరు అడుగుతూనేవుంటారు, వారు అడిగినదానిలో పదోవంతో, పాతికవంతో ఇస్తూనేవుంటారు. అయితే కరవు సాయం అంటే ఏమిటి, ఎందుకు, ఎవరికోసం అన్నది మాత్రం అర్థంకాని ప్రశ్నగానే మిగిలి పోతూనే వుంది ఎన్నేళ్లు గడిచినా.

కరవుకు ప్రధాన బాధితులు - రైతులు, వ్యవసాయకూలీలు. నీళ్లులేక కొందరు పంట వేయడమే మానుకుంటే, మరికొందరు నీళ్లుచాలక వేసిన పంటలు ఎండబెట్టుకొని నష్టపోతారు. వ్యవసాయ పనులు మందగిస్తాయి కాబట్టి, దినకష్టం చేస్తే తప్ప పొట్టనిండని కూలీలకు పనిదొరకదు, పూటగడవదు. కరవు సహాయం అంటూ చేస్తే ఈ రెండు వర్గాల ప్రజలకు చేయాలి. కాని కేంద్రం యిచ్చే సహాయం, అది అడిగిన దానిలో పదోవంతుకాని, పాతికవంతు కాని; ఎప్పుడైనా ఈ రెండు వర్గాల ప్రజలకు అందుతున్నదా అన్నది కూడా ఒక ప్రశ్న.

ఇప్పటి సంగతే చూద్దాం. రాష్ట్రంలో మూడునెలల క్రితమే కరవు మేఘాలు దట్టంగా అలుముకున్నాయి. కృష్ణా డెల్టాకింద గుంటూరు, కృష్ణ, నల్గొండ, ఖమ్మం, ప్రకాశం జిల్లాలలో ఖరీఫ్‌పంట అదును తప్పిపోయింది. అయితే ఆలస్యంగానైనా వర్షాలు పడడం, కృష్ణకు కొద్దోగొప్పో నీరు రావడంతో రైతులు పంటలసాగు మొదలు పెట్టుకొన్నారు. ఆ గ్రామాలలో ఈనాడు కరవు ఛాయలు లేవు; పరిశీలనకు వెళ్లిన కేంద్ర బృందానికి కూడా ఎక్కడ చూసినా పచ్చగా కన్పించింది. కేవలం వర్షాలమీద ఆధారపడే అనంతపురం వంటి ప్రాంతాలలో ఈనాటికీ కరవు కారు మబ్బుల నీలినీడ అల్లుకొని వున్నది కాని, తతిమా ప్రాంతాలలో పరిస్థితి తీవ్రత కేంద్రబృందం మనసుకు ఎక్కలేదని వారి మాటలలోనే అర్థమై పోయింది. అయినా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వేలాది కోట్ల రూపాయల సహాయం అడిగారు.

ఒకవేళ చంద్రబాబు పలుకుబడికి జంకి, ఎంతోకొంత కరవునిధి ఇచ్చారనే అనుకుందాము; దానితో రాష్ట్రప్రభుత్వం ఏమి చేస్తుంది, ఎవరికి సహాయం అందిస్తుంది? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పగల్గిన అధికారి వుంటారని భావించలేము. అందుకు కారణం- ఏనాడుకూడా కేంద్రం ఇచ్చే కరవు సహాయం నిజంగా కరవు బాధితులకు చేరిన సాధ్యం లేకపోవడం. అసలు రైతాంగానికి ఏ రూపంలో కరవు సహాయం అందించాలనే మార్గదర్శక సూత్రాలు కూడా లేవు. ఇది వరకు ఇటువంటి సందర్భాలలో సబ్సిడి ఎరువులు, విత్తనాలు పంచేవారు. ఇప్పుడా పద్ధతి లేదు. పంటలభీమా అమలుచేసి, నష్టపోయిన రైతాంగానికి పరిహారం చెల్లించాలన్న ప్రయత్నం కొంతకాలం జరిగింది; కాని దాని అమలులో వచ్చిన సమస్యలను పరిష్కరించలేక ఆ పథకాన్ని కాగితాలకు మాత్రమే పరిమితం చేశారు. భూమిశిస్తు మినహాయింపు పాతకాలంలో పెద్ద సహాయం; ఎన్‌టిఆర్ పుణ్యాన అసలు భూమి శిస్తే లేకుండా పోయింది. సొసైటి అప్పులు, పంట రుణాలు, వాయిదా వేయడం, వడ్డీ తగ్గించడం, కొత్త అప్పులు ఇవ్వడం,వంటివి జరిగాయి కొంతకాలం. కాని ఇప్పటి ప్రభుత్వం వాటి జోలికి వెళ్లడంలేదు. కరవువచ్చినా, వరద వచ్చినా రుణాలు తిరిగి చెల్లించ వలసిందేనని రైతుల గొంతు మీద కత్తిపెట్టి మరీ వసూలు చేస్తున్నారు. పోనీ వచ్చిన సహాయాన్ని ఎకరానికి ఇంత అని లెక్క వేసి పందారం చేస్తున్నారా అంటే అదీ లేదు. ఇక కేంద్రం సహాయం ఇచ్చేది ఎందుకు, రాష్ట్రం తీసుకునేది ఎందుకు?

వ్యవసాయ కూలీల పని కూడా అంతే. కరవు దినాలలో ఏదో ఒక పని కల్పించి, వారి కడుపుకు ఇంత తిండి దొరికితే చూడడానికి ఇదివరలో రోడ్ల నిర్మాణం, పాఠశాల భవనాలు కట్టడం వంటివి చేసేవారు. కాని ఇప్పుడు ఈ పనులకు కూలీల అవసరమే లేకుండా పోయింది; మొత్తం పని యంత్రాల ద్వారా జరిగే పోతున్నది. అందువల్ల కరవు నిధులతో చేపట్టే పనులలో కూలీలకు పనే దొరకడం లేదు.

కరవు వల్ల బాధితులైన ఈ రెండు వర్గాల ప్రజలకు చిల్లిగవ్వ చెందనప్పుడు కేంద్రం ఇచ్చే నిధిని

జనార్థనం

కరవు సహాయం అందడం ఎంత వరకు సమంజసం? ఈ వర్గం ప్రజల దౌర్భాగ్య పరిస్థితిని భూతద్దంలో చూపించి అందినంత నిధి రాబట్టుకోవడం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత వరకు న్యాయం?

ప్రభుత్వాలకు నిజంగా కరవు బాధితులకు సాయం చేయాలనే తలంపు వుంటే - రైతాంగానికి కరవు పరిస్థితులలో వేసుకోవాల్సిన పంటల గురించి, వాటి జాగ్రత్తల గురించి వివరించి చెప్పడంతో పాటు, అందుకవసరమయ్యే పంట పెట్టుబడిని అప్పుగానో, సప్పుగానో అందచేయాలి. కరవు నివారణ కార్యక్రమాలలో ఇది తాత్కాలిక ఉపశమనం వంటిది మాత్రమే. రెండవ ప్రక్క, మళ్లీ కరవు వచ్చినా ఇబ్బంది కల్గకుండా సమ్మకమైన నీటి వసతి సృష్టించడానికి శాశ్వత ప్రాతిపదిక మీద కృషి జరగాలి. కేంద్రం ఇచ్చే నిధులు ఇటువంటి కార్యాచరణ ప్రణాళికతో వెచ్చిస్తే నిజమైన కరవు బాధితులు పూపిరి పీల్చుకోగల్గుతారు. అంతే తప్ప వారి బాధలు చూపించి, నిధులు రాబట్టి, వాటిని ఇతరత్రా పనులకు వాడడం మాత్రం అన్యాయం, దానికి కరవు సహాయం అని పేరు పెట్టడం మరీ మోసం.

చంద్రబాబు అడిగిన డబ్బు సాయం, బియ్యం కేటాయింపుల విలువ అయిదు వేల కోట్ల వరకు వుంది. ఢిల్లీలో ఆయన పలుకుబడి తెల్సిందే కాబట్టి, ఇందులో సగం అయినా ఇస్తుంది కేంద్రం. ఇంత పెద్ద మొత్తంలో అందే నిధిని - పనికి ఆహారం పథకం పలె గాలికిపోయె పేల పిండి రామార్పణం అన్నట్లు కాకుండా, గ్రామాలలో చిన్న నీటి పారుదల వ్యవస్థ పునర్నిర్మాణానికి ఒక పథకం ప్రకారం వెచ్చించ గల్గితే చంద్రబాబు పేరు చరిత్రలో నిల్చి పోతుంది. కాని ఆయనకు రేపటి ఎన్నికలలో ఓట్ల మీద వున్న ఆసక్తి చరిత్రలో నిల్చే పేరు మీద, రైతులకు జరిగే మేలు మీద ఎంత మాత్రం వున్నట్లు కన్పించడం లేదు. మన రాష్ట్రం చేసుకున్న పాపం అది!

జనవాణి

పోలీసులూ! ఇదేం అన్యాయం

అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఎలా ఆపలేరో, లాఠీలతో ప్రజా వుద్యమాలను అణచాలన్న ప్రభుత్వ ప్రయత్నాలు అంతే. గతవారంలో రొయ్యలగుంటలకు మోటర్ల బిగింపు, విద్యుత్ అదనపు లోడు డిపాజిట్లను వ్యతిరేకిస్తూ నెల్లూరు విద్యుత్ భవన్ వద్ద ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ పార్టీల కార్యకర్తలు, రైతులనుపోలీసులు ముందు హెచ్చరికలేవీ లేకుండా చావ చితక కొట్టడం అమానుషం. జక్కా వెంకయ్య, సివి. శేషారెడ్డి వయస్సులో పెద్దవారైన నాయకులు. వీరిపైనా లాఠీలు ఝుళిపించారు. జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు 12లక్షల మంది ప్రజలకు ప్రతినిధి. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి గౌరవనీయమైన వ్యక్తి. వీళ్లను రౌడీలమాదిరి కాలరు పట్టుకొని పోలీసులు లాగడం చూసేవారికి పరమ అసహ్యంగాతోచింది. కరెంట్ ఛార్జీలు కష్టపడి సంపాదించి కట్టేవారికి అవి పెరగడం బాధగా తోస్తాయి. ఎస్పీ, డిఎస్పీ, సిఐ, ఎస్‌ఐ, కానిస్టేబుళ్లు కరెంట్ ఛార్జీలు ప్రత్యక్షంగా చెల్లించరు కాబట్టి వారికి బాధ తెలియదు. గౌరవించి గౌరవం పొందడం బహుశా ఈ జన్మలో పోలీసులు నేర్చుకోరు. పోలీసులను ప్రజలు పరమ నీచంగా చూస్తారంటే దానికి కారణం వారి వైఖరే. పోలీసులు కొట్టే ప్రతి లాఠీదెబ్బ రేపటి ఎన్నికల బ్యాలెట్‌లో చంద్రబాబుకు ఓటర్ తగిన బుద్ధి చెప్పే ఆయుధమౌతుంది. ఆ విషయం గమనిస్తే బాగుపడతారు. లేకుంటే పాలకులు, పోలీసుల్లా అగుడుపడతారు.

నెల్లూరు — నీ. వెంకట్

నదీ జలాలను అనుసంధానించాలి

దేశంలోని నదీ జలాలన్నీ ఒకే గొడుగు కిందికి తెచ్చే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సిందిగా సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వాన్నిఆదేశించింది. నిజానికి ఈ అంశాన్ని కేంద్రం ఎప్పుడో పరిశీలించి వుండాల్సింది. దేశంలోని నదులను అనుసంధానం చేయాలన్న డిమాండ్ ఎంతో కాలంగా వినబడుతూంది. నదీ జలాల అనుసంధానం జరగక పోవడంవల్ల అంతర్ రాష్ట్ర గొడవలు ఎక్కువయ్యాయి. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తాము తప్ప ఇతరులు ఎవరూ నదీ జలాలు వినియోగించుకోవడానికి వీలు లేదన్నట్లు వ్యవహరిస్తున్నాయి. భవిష్యత్తు తరాల బాగోగులకోసం, నదీజలాల వృధాను అరికట్టడంలోనూ నదీజలాల అనుసంధానానికి కేంద్రం శ్రీకారం చుట్టాలి.

బుచ్చిరెడ్డిపాళెం — ఎన్. రమణ

కేరళను ఆదర్శంగా తీసుకోవాలి

విద్యుత్ ఛార్జీలను హెచ్చిస్తూ జారిచేసిన ఉత్తర్వులను కేరళలోని ఎ.కె. ఆంటోని నేతృత్వంలోని డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఉపసంహరించుకోవడం నిజంగా అభినందించ తగ్గవిషయం. ఆంటోని ప్రభుత్వం ప్రజాభి ప్రాయాన్ని సకాలంలో అంచనా వేయక పోవడంవల్లే ఛార్జీల ఆందోళన హింసాకాండకు దారితీసింది. మన రాష్ట్రంలోనూ ప్రతి యేడాది విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారు. ప్రజలు విద్యుత్ ఛార్జీల భారం మోయలేని స్థితిలో వున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజల నాడిని గుర్తించక పోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు.

నెల్లూరు — వి. అరుణకుమారి

జయలలిత పిచ్చి ప్రేలాపనలు

ప్రజాస్వామ్య దేశంలో అత్యున్నత పదమైన ప్రధానికి అర్హుడైన వ్యక్తిని ప్రజలనుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు

తరువాయి 10వ పేజీలో

జనభూమి

50ఏళ్లక్రితం ఈవారం
12-9-1952

పేజీలు:8 — వెల: 0-2-0

ఎమ్మెల్యే నానాదాస్ ఎమ్మెల్యే శంకరయ్య అరెస్ట్

కోవూరు తాలూకాలో త్వరలోనే మరొక తెలంగాణా చరిత్రను, పునరావృతం చేయుటకు కమ్యూనిస్టులు ఒక ప్లాను చేసుకొని ఇప్పటి నుంచీ పని ప్రారంభించారా అనిపిస్తోంది. కొడవలూరు 144సెక్షన్ ధిక్కార సమయంలో కమ్యూనిస్టుల నివాదాలు, రాజకీయ బాధితులకు పట్టాల కివ్వబడిన బంజరు భూముల బలవదాక్రమణ వుద్యమాన్ని వాపిల్ల, వప్పేరు ఫారెస్టు, కలిగిరి రిజర్వాయరులకు విస్తరింపజేయటం, బొడ్డువారిపాళెంలో 1949లో పట్టాపొందిన పడియారం రాయప్ప భూముల దురాక్రమణ, వగైరా సంఘటనలన్నీ తెలంగాణా చరిత్ర పునరావృతమునకు నాంది ప్రస్థావనలనిపిస్తున్నాయి.

కోవూరు తాలూకాలో తెరుపుపిస్తీర్ణం300ఎకరాలు 1948వరకి దానిలో కొంతభూమిని మాత్రం స్థానిక హరిజనులు ఆక్రమించుకొని సాగుచేసుకొంటున్నారు. మిగతా అంతా బంజరుగానే యున్నందున, అప్పటి కలెక్టర్ అయ్యంగారు అందులో 150 ఎకరాల భూమిని, భూమిలేని నిరుపేద రాజకీయ బాధితులకు మంజూరు చేశారు. తర్వాత 1949లో వచ్చిన కలెక్టరు మలయప్పన్ ఈ లిస్టులోని రాజకీయ బాధితులను 24కు తగ్గించి 115ఎకరాలు మాత్రమే మంజూరు చేశారు. ఈ భూములకు1950లో పట్టాలివ్వటం, సాగు చేసుకోవటం జరిగింది. ఈ సంవత్సరంగూడా రాజకీయ బాధితుల భూములను హరిజనులు ఆక్రమించుకోవడం,కలెక్టరు రాజీ సంప్రదింపులు జరిపి, విఫలుడుగావడం,

50 ఏళ్ల క్రితం ఈ వారం

విధిలేక తాసిల్దారు మొన్న 7తేది 144సెక్షన్ జారీ చేయడం జరిగింది. తమ పొలాల్లో వాట్లు వేయించుకొంటున్న ఈ రాజకీయ బాధితులను 7తేదినే బస్వారెడ్డి శంకరయ్య నాయకత్వాన అటకాయించటం, దానిపై అధికార్లు వచ్చిచెప్పటంతో వారు తిరిగి వెళ్లటం జరిగింది. 144రద్దుకై బస్వారెడ్డి శంకరయ్య వగైరాలు మద్రాసు రాయబారం వెళ్లివచ్చి, తిరిగి 10తేది ఉదయం నానాదాస్(పార్లమెంట్ మెంబర్)నాయకత్వాన మళ్లీ అటకాయించారు. తిరిగి సాయంకాలం

తరువాయి 10వ పేజీలో

క్లైం పోలీసు సతాయింపు

నెల్లూరు పట్టణంలోని బంగారు వ్యాపారస్తులకు ఇటీవల కాలంలో క్లైం పోలీసుల వేధింపు లెక్కువయ్యాయి. దొంగ బంగారం కొన్నారంటూ పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్తే, విడిపించడానికి క్లైం పోలీసులు కోరినంత బంగారం ఇచ్చి రావాల్సి వస్తుందని వ్యాపారస్తులు లబోదిబో మంటున్నారు. క్లైం పోలీసులు

గొల్లుమంటున్న నగల వ్యాపారులు

తరచూ వేధించడం మూలంగా రికవరీ బంగారం కట్టలేక కొందరు బంగారు వ్యాపారస్తులు దివాళా తీయడంతోపాటు, పట్టణాన్ని విడిచి సైతం వెళ్లిపోయిన సాదృశ్యాలున్నాయి. నెల్లూరు చిన్న బజారులో వందకుపైగా బంగారు, వెండి కొనే అంగళ్లున్నాయి. చుట్టుప్రక్కల పల్లెల నుంచి తమ అవసరాల నిమిత్తం పలువురు బంగారు, వెండి కొనడం, అమ్మడం చేస్తుంటారు. వీరు దొంగలా, దొరలా అనేది తమకొక్కడ తెలుస్తుందని, ఈ విధంగా శల్య పరీక్షలు చేస్తుంటే తమ వ్యాపారం ఎలా సాగుతుందని బంగారు వ్యాపారస్తుల వాదన. సంవత్సరం, రెండు సంవత్సరాలు గడిచాక ఒక వ్యక్తికి బేడీలు వేసుకొని తీసుకువచ్చి క్లైం పోలీసులు, కొన్ని అంగళ్ల ముందు ఒక పథకం ప్రకారం నిలబెడుతున్నారట. వాస్తవంగా ఆ వ్యక్తి పది సవర్లు బంగారం అమ్మివుండినా ముప్పై సవర్లుగా ఆ సందర్భంలో చెప్పిస్తున్నారు. అక్కడ నుంచి బంగారు అంగళ్ల వారిని క్లైం పోలీసులు అదుపులో తీసుకొని ముక్కు పిండి ఈ మొత్తం బంగారం రికవరీ చేస్తారు.

గతవారంలో రమేష్, సతీష్ అనే బంగారు వస్తువుల తయారీదారులు, 22

తొలవు 11వ పేజీలో

కటకటాల్లో గజదొంగలు

నెల్లూరు టౌన్‌లో గత కొంత కాలంగా పోలీసుల కళ్లుగప్పి మోటారు సైకిళ్లు, ఇళ్లలో విలువైన వస్తువులను మాయం చేస్తుండిన ఇద్దరు గజ

నెల్లూరు సంగతులు

దొంగలను, పోలీసులు పట్టుకొన్నారు. వీరి వద్ద నుంచి నాలుగు మోటారు సైకిళ్లు, 90గ్రాముల బంగారం, 8.55 కేజీల వెండి వస్తువులను స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి 11తేది విలేఖరులకు వివరించారు. జకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన షేక్ సత్తార్ గతకొద్ది సంవత్సరాలుగా మోటారు సైకిళ్లు దొంగిలించి వీటిని ప్రక్క జిల్లాల్లో దర్జాగా అమ్మేసేవాడు. జకీర్‌హుస్సేన్ నగర్‌లోని శ్రీధర్, భారత కృష్ణమూర్తి, వెంకటేశ్వరపురంకు చెందిన ఎం.మల్లికార్జునరావుల మోటారు సైకిళ్లను ఇతనే మాయం చేశాడు. సత్తార్ ఇంట్లో మరో బజాజ్ చేతక్ స్కూటర్‌ను సైతం పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. హైదరాబాద్‌కు చెందిన దొడ్లాజి బాబుకు రాష్ట్ర మంతటా దొంగతనాలు చేసిన చరిత్ర వుందట. ఈ ఏడాది జూన్‌లో పట్టణం

తొలవు 11వ పేజీలో

నెల్లూరు జిల్లా కేబుల్ టివి ఆపరేటర్లకు విజ్ఞప్తి

ప్రియమైన మిత్రులారా!

ప్రతి ఇంటా విజ్ఞాన, వినోదాలతో పాటు సమాచారాన్ని పంచిపెట్టే కేబుల్ టివి ఆపరేటర్లకు పెరుగుచున్న ఖర్చులతోపాటు, పెరుగుతున్న పే ఛానల్స్ భారంతో మన మనుగడ గురించి సమిష్టిగా చర్చించవలసిన అవసరం ఏర్పడినది.

జెమిని, తేజలను పేఛానల్స్‌గా చేస్తున్నట్లు ప్రకటించడంతో మన ఇబ్బందులు మొదలవుచున్నాయి. ఇప్పటికే మెరుపులా మెరిసి "మా" టివి పే ఛానల్ అయిపోయినది. "సన్" టివిని గాని మరి ఏ ప్రాంతీయ భాషా ఛానల్స్ (సూర్య, ఉదయ, ఉషా)ను పే ఛానల్స్‌గా చేయలేకపోయిన వారు, మన బలహీనతను ఆధారంగా చేసుకొని జెమిని, తేజ టీవిలను పే ఛానల్స్‌గా చేస్తున్నారు. తెలుగు ఛానల్స్‌ను భారతదేశంలోని అన్ని ప్రాంతాల వారితో పాటు ఇతర దేశాలలోని వారు కూడా చూస్తున్నారు గదా! మరి డీకోడర్స్‌కు మా డిస్ట్రిబ్యూటర్స్‌ని కలవండి, అని ఆంధ్రా డిస్ట్రిబ్యూటర్స్ పేర్లు మాత్రమే టీవీలో చూపడంలో వాళ్ల అంతర్యమేమిటో ఆలోచించండి

పే ఛానల్స్‌కి ఇప్పటి వరకు ఎవరైనా పది శాతమునకు మించి కట్టకపోవడం ఆనవాయితీగా వుంది. కానీ జెమిని, తేజ ఛానల్స్‌కి నూటికి నూరు శాతం చెల్లించాలి అనడం హాస్యాస్పదంగా వుంది. మీరు ఎవరి ప్రలోభాలకు లొంగి నష్టపోవద్దు. డీకోడర్లను కొనకుండా సమిష్టిగా కృషి చేస్తాము. ఒత్తిడికి లోనై ఎవరైనా కొని ఉంటే డిపాలను తిరిగి ఇవ్వమని కోరండి. చిన్న చిన్న ఆపరేటర్ల సమస్యలను అధ్యయనం చేసి భవిష్యత్ కార్యక్రమ రూపకల్పన చేయడానికి తేది15.9.2002 ఆదివారం ఉ9.30 గంటలకు నెల్లూరు బిఆర్ హైస్కూల్ లోపల జరిగే సమావేశానికి మీరందరూ తప్పక హాజరు కావలసినదిగా విజ్ఞప్తి

గమనిక: అన్ని తెలుగు ఛానల్స్ ప్రతినిధులకు ఆహ్వానం పంపడమైనది.

భవదీయ కేబుల్ ఆపరేటర్లు

వి.బాజిరెడ్డి, ధనలక్ష్మిపురం, ఫోన్: 0861 - 368143
ఎం.విజయకుమార్‌రెడ్డి, బుచ్చి, ఫోన్: 08622 - 73359
ఎం.ఎస్.ఓంప్రకాష్, పెనుబర్తి, ఫోన్: 0861 - 368143
కె.కృష్ణారావు, కాకుపల్లి, ఫోన్: 0861 - 368047
యం. వెంకట సుబ్బారెడ్డి బంగారులకండ్రిగ, ఫోన్: 0861 - 368035
ఎం.వి.సుబ్బారెడ్డి, మూలరాజాగూడూరు
ఎం.శేఖర్, వాడలరూరు, ఫోన్: 08621 - 85364
ఎ.శ్రీనివాసులురెడ్డి, కలువాయిపాలెం, ఫోన్: 0861 - 368197
ఓ.శ్రీనివాసులు, బ్రహ్మదేవి



హైదరాబాద్‌లో జరగబోతున్న జాతీయ క్రీడలను పురస్కరించుకొని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో క్రీడల లోగో 'వీర'ను ఆవిష్కరించిన రత్నం కోచింగ్ సెంటర్ విద్యార్థి, గత ఏడాది ఇంటర్మీడియేట్ బైపిసి గ్రూప్ స్టేట్ టాపర్ ఎమ్వీఆర్ రాకేష్, జిల్లా కలెక్టర్‌కు అందిస్తున్న దృశ్యం.

కొత్త లాఠీ వచ్చింది! జాగ్రత్త!!

నెల్లూరు పోలీసుల చేతికి సరికొత్త లాఠీ అందింది. ఈ లాఠీతో కొడితే ఎముకలు విరగవు గానీ; శరీరంలో ప్రతి అణువు దెబ్బ తాలూకు నొప్పికి తల్లడిల్లి పోతుంది. దీని వల్ల ఈ లాఠీ దెబ్బతిన్న వ్యక్తి ధర్నా, ప్రదర్శన జరుగుతున్న ప్రదేశం వీడిపోవడం ఖాయం. ఫైబర్ లాఠీలుగా పిలవబడే 200 లాఠీలు గత నెల 31తేది జిల్లాపోలీసు కార్యాలయానికి చేరాయి. ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య చేటుచేసుకొంటే ఈ లాఠీ చేతబట్టి పోలీసులు అదుపులోకి తెస్తారు. ఈ లాఠీని పైకెత్తి కొట్టగానే స్ప్రింగ్‌లా వంగుతుంది. అదేరకమైన తెలుపు రంగులో వుండడం వల్ల టివి కెమెరాలు, మామూలు కెమెరాల్లో సాంకేతికమైన గ్లేర్ కారణంగా ఇంతకు ముందు పోలీసులు వాడుతున్న మామూలు లాఠీల్లా సరిగా కనపడవు. ఈ నెల 2తేది విద్యుత్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కార్యకర్తలపై ప్రయోగాత్మకంగా ఈ లాఠీలనే ప్రయోగించారు. ఈ లాఠీ దెబ్బలు తిన్నవారు అయోడెక్స్ పూసుకొని ఆరు రోజులు వేడినీటి కాపడం పెడితేగానీ తగ్గలేదు. గతంలో పోలీసులు వాడుతున్న పేము లాఠీలతో కొన్నిసార్లు ఎముకలు విరగడం, రక్తగాయాలవ్వడం జరిగేది. ఈ స్థితిలోనే నిందితులను న్యాయస్థానాలకు హాజరుపెడితే న్యాయ

రక్తం కారదు గాయం మానదు

మూర్తులు, పోలీసులను చీవాట్లు పెట్టడం జరుగుతుండేది. పలు కేసుల్లో దెబ్బలు తిన్నవారు కాళ్లు, చేతులు విరగదీసినందుకు పోలీసులపై ప్రైవేటు కేసులు పెట్టి గెల్చారు. దీంతో కొందరు పోలీసులు ఉద్యోగాలు పోగొట్టుకోవాల్సి వస్తుండేది. కోర్టులు, మానవహక్కుల సంఘాల గొడవలు, గందరగోళా లెందుకని మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ హైటెక్ ఫైబర్ లాఠీలు మన పోలీసులకు అందుబాటులోకి తెచ్చారు. ఎస్పీ గారు అర్జెంట్ ఆర్డర్ ఇచ్చి వీటిని నెల్లూరు తెప్పించారు. జిల్లాలో ముఖ్యమైన స్టేషన్లకు వీటిని పంపాల్సి వుంది. కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన, ధర్నాలు చేసేవాళ్లు ఇక జాగ్రత్తగా ఉండాలి సుమా!

ఆస్తమాకు కారణం వాయుకాలుష్యమే!

వాయు కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రముఖ ఛాతీ వ్యాధుల వైద్యుడు, ప్రొఫెసర్ ప్రేమానంద్ చెప్పారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిరంతర వైద్య విద్యా కార్యక్రమంలో భాగంగా ఐఎంఏ హాల్‌లో 9తేది నిర్వహించిన సదస్సులో డాక్టర్ ప్రేమానంద్ మాట్లాడుతూ ఆస్తమాకు ప్రధాన కారణం అలర్జీ. దీని చికిత్సను స్టీరాయిడ్ ఇన్హలేషన్ మందు వాడాలన్నారు. ఈ కార్యక్రమం ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు సత్యనాథ్, పెంచల రెడ్డి, మెడికల్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్లు దొరస్వామినాయుడు, కార్యదర్శి సుధాకర్ రెడ్డిన్ లాబొరేటరీ ఏరియా మేనేజర్ పి.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బేజార్! ఈ రైతుబజార్

ముందు చూపులేని పథకాలు, చిత్తశుద్ధిలేని పనులతో లక్షల రూపాయల నిధులు బూడిదలో పోసిన పన్నీరవుతున్నాయి. నెల్లూరు ఫత్తేఖాన్‌పేట ప్రాంతంలో 50లక్షలు వెచ్చించి నిర్మించిన రైతు బజారు మూతపడేందుకు సిద్ధంగా వుంది. దీని అతీ, గతీ పట్టించుకొనే వారే లేక పోవడంతో ఈ రైతు బజారు అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకగా నిలబడ నుంది. మూడు కోట్ల రూపాయల విలువైన మునిసిపల్ స్థలంలో అప్పటి కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఈ రైతు బజారును నిర్మింపజేశారు. గత ఏడాది ఆగస్టు 31తేది అప్పటి ఇళ్లమంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి చేతుల మీదుగా దీన్ని ప్రారంభించారు. 72 షాపులతో, ప్రారంభంలో రైతు బజారు కళకళ లాడింది. చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు తాజా కూరగాయల తెచ్చి అమ్ముతుండడంతో కొనుగోలుదారులు సైతం పెద్ద సంఖ్యలో ఈ మార్కెట్‌కు వచ్చేవారు. దీన్ని కూడా తక్కువ రేట్లకు ఇక్కడ అమ్ముతుండడంతో మద్రాసు బస్టాండ్ వద్ద గల ఎసి కూరగాయల మార్కెట్‌లోని హోల్‌సేల్ వ్యాపారులకు కన్నుకుట్టింది. ఇక్కడ కొన్ని షాపులు ఖాళీగా వుండడంతో అప్పటి రైతు బజారు అధికారిని భయపెట్టి, రైతులుగా గుర్తింపు కార్డులు తీసుకొని ఎసి మార్కెట్ వ్యాపారస్తులు ఇక్కడ కొన్ని షాపులు

50లక్షల నిధులు బూడిదలో పోశారు

ప్రారంభించారు. వీరు ఒక పథకం ప్రకారం కూరగాయల ధరలను ఎక్కువ రేట్లకు అమ్మి రైతు బజారులో రేట్లు ఎక్కువనే భ్రమకల్పించి మార్కెట్‌కు ప్రజలు రాకుండా చేశారు. నెల్లూరు రూరల్, తోటపల్లిగూడూరు, ఇందుకూరుపేట, బుచ్చి మండలాల నుంచి బుట్టల్లో కూరగాయలు తెచ్చుకొన్న రైతులు జనం రాకుండా పోవడంతో సాయంత్రానికి అమ్ముతయ్యే కూరగాయలు రెండు, మూడు రోజులకు గానీ అమ్ముడు కాకపోయేసరికి వీరంతా మళ్లీ మద్రాస్ బస్టాండ్ కూరగాయల మార్కెట్ ముందుకు చేరారు. చర్చి గ్రౌండ్స్ నుంచి నెహ్రూ బొమ్మ వరకు, పొదుపొయ్యాక మార్కెట్‌లో గంపలు పెట్టుకొని అమ్ముకొనే వాళ్లు 200 మంది వరకు వున్నారు. ఫత్తేఖాన్ పేట రైతు బజారులో తూకానికి తక్కెదలు, విద్యుత్ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేది. ప్రస్తుతం వీరు ఎసి మార్కెట్ ముందు చిమ్మ చీకటిలో వ్యాపారం చేస్తున్నారు. ప్రస్తుతం ఫత్తేఖాన్‌పేట రైతుబజారులో ఎనిమిది మంది మాత్రమే కూరగాయలు అమ్ముతున్నారు. బుట్టల్లో కూరగాయలు అమ్మే వారి వల్ల ఎసి మార్కెట్ ప్రాంతంలో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ స్తంభించిపోతోంది.

స్టోన్‌హౌస్‌పేటలో వివిఎస్ బాలికల పాఠశాల ప్రక్కనే అప్పటు కలెక్టర్‌గా పనిచేసిన శ్రీలక్ష్మి ప్రత్యేక శ్రద్ధతో పెట్టించిన రైతు బజారు కూడా మూతపడింది. పట్టణంలో ప్రత్యేక

తొలవు 11వ పేజీలో

25లక్షలకు క్లీన్‌బౌల్డ్

ఆత్మకూరులో క్రికెట్ బెట్టింగుల పేర పలువుర్ని నమ్మించి విందు ఫ్యాన్సీ షాపు యజమాని వాయుగుండ్ల రమేష్ 25లక్షల మేర శఠగోపం పెట్టాడు. వివిధ దేశాల్లో జరిగే క్రికెట్ మ్యాచ్‌ల సందర్భంగా పలుపురు ఆత్మకూరు యువకులు రమేష్‌తో లక్షలాది రూపాయలు బెట్టింగ్ కాసేవారు. నెల రొటేషన్ తర్వాత ఈ డబ్బులు ఆయన తిరిగిచ్చే వాడు. దీంతో

క్రికెట్ బెట్టింగ్ వ్యాపారి పరార్

పలువురికి ఇతనిపై నమ్మకముండేది. ఈ మధ్య భారత్ ఆడిన ట్రయాంగులర్ సీరిస్‌లో రమేష్‌కు ఐదు లక్షల రూపాలయలొచ్చాయి. ఆ తర్వాత జరిగిన సీరిస్‌లో 12లక్షలు నష్టపోయాడు. తనపై పందెం కాసిన వ్యక్తులకు మూడింతలు మొత్తాలు రమేష్ ఇచ్చేవాడు. పట్టణంలో పెద్ద ఫ్యాన్సీ షాపు కావడంతో పలువురు కేజీ బంగారం వరకు ఇతని దగ్గర కుదవ పెట్టివున్నారు. వారం రోజుల క్రితం ఆత్మకూరు నుంచి బిచాణా ఎత్తేసి కోవూరు సివిల్‌కోర్టులో తాను 28లక్షల రూపాయల ఆస్తి అప్పు వున్నానని ఆరు లక్షల మాత్రమే ఆస్తి వున్నట్లు ఐపిపిటిషన్ దాఖలు చేశాడు. దీంతో రమేష్ క్రికెట్ బాధితులు సచిన్ రక్ అవుట్ అయినట్లు తల్లడిల్లి పోతున్నారు. ఆత్మకూరులో ఈ క్రికెట్ బెట్టింగులను ముందుగా పోలీసులు అరికట్టి వుంటే ఈ రోజు ఇంత మంది వీధినపడేవారు కాదు.

గూడూరులో ఫ్లైఓవర్ బ్రిడ్జి కావాలి

గూడూరు పట్టణాన్ని రెండుగా విడదీస్తూ రైల్వేట్రాక్ వుండడంవల్ల అటు పడమర గూడూరు, ఇటు తూర్పు గూడూరు ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. రైల్వేట్రాక్‌పై ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఏళ్లతరబడి జరుగుతున్న ప్రయత్నాలు ఆచరణ రూపం దాల్చక

తొరవ 12వ పేజీలో

కలెక్టర్‌పై రైతుల కన్నెర్ర

వరికుంటపాడు మండలంలోని పామూరుపల్లె, కొండాయపాళెం, కృష్ణంరాజుపల్లె, మహ్మదాపురం, గొల్లపల్లె గ్రామాలకు గత కొన్నిరోజులుగా గండిపాళెం విద్యుత్ ఉపకేంద్రం నుండి సక్రమంగా విద్యుత్ సరఫరా కానందుకు నిరసనగా బుధవారం కరవుబృందం వెంట పర్యటించిన కలెక్టర్ అనంత

జిల్లావార్తలు

రాముని ఆయా గ్రామాల రైతులు జడదేవిలో నిలిపి, తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ట్రాక్టర్లలో వందలాదిమంది రైతులు కరెంటు సమస్యను కలెక్టరుకు నివేదించేందుకు జిల్లా తెలుగుయువత కార్యదర్శి చంద్రా ఉమామహేశ్వరరావు, పామూరుపల్లె సర్పంచ్ మధుసూదనరావుల ఆధ్వర్యంలో తరలివచ్చి కారుకు అడ్డంగా నిలబడి సమస్యను నివేదించారు. కలెక్టరు దీనిపై స్పందిస్తూ, ప్రస్తుతం కరవుబృందం పర్యటిస్తున్నందున స్థానిక సమస్యలు గురించి తర్వాత కలిస్తే పరిష్కరిస్తానని సచ్చజెప్పారు. అయినప్పటికి కలెక్టరుపై వారు తిరగబడ్డారు. ఎప్పుడు కరవుబృందం పర్యటించినా కేవలం రోడ్లు బాగుండే ఊర్లలో తిప్పుతున్నారని మారుమూల గ్రామాలకు తీసుకరావడం లేదని నిరసించారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ, సమయాభావం వల్ల మండలంలో ఒక గ్రామంలో పరిస్థితి చూస్తే అవి అంతటికి వర్తిస్తుందని సర్దిచెప్పారు. విద్యుత్ సమస్యపై ఎస్‌ఇకి వివరించి మీవద్దకు పంపుతానన్నారు. అనంతరం జడదేవి మహిళలు ఖాళీబిందెలతో కరవుబృందానికి స్వాగతం పలికారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికార్లు పైపులైను వేయనందున తాము త్రాగునీటికి కష్టాలు పడుతున్నామని చెప్పారు. వెంటనే లైను ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

అధికారులే అభివృద్ధి నిరోధకులు

అధికారులే అభివృద్ధి నిరోధకులుగా తయారైతే ఎలా అని ఎమ్మా డాక్టర్ ఉక్కాల రాజేశ్వరమ్మ సందేహం వ్యక్తం చేశారు. శనివారం పొదలకూరులో ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖాధికారుల నిర్లక్ష్యం

తొరవ 8వ పేజీలో



దుత్తలూరు మండలం నర్రవాడలో కరవు పరిస్థితులపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యుడు వి.జయకృష్ణ, జిల్లా కలెక్టర్ జి.అనంతరాము, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు తదితరులు

ఛైర్మన్ - కమీషనర్ సిగపట్లు

కావలి మునిసిపల్ ఛైర్మన్, కమీషనర్ల మధ్య పచ్చ గడ్డివేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొనడంతో ప్రజా సమస్యలు పరిష్కరించే వారు లేకుండా పోయారు. దీంతో పట్టణంలో ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లున్నాయి. కౌన్సిల్ చేసిన తీర్మానాలు, ఛైర్మన్ చేసిన సిఫార్సులను కమీషనర్ తీసి పక్కన పెట్టేస్తున్నారు. గత ఆరు నెలలుగా కావలిలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వుంది. దీని నివారణకు పట్టణంలో 24 ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది. కాని అత్యవసరంగా అమలుపర్చాల్సిన ఈ తీర్మానాన్ని మునిసిపల్ కమీషనర్ బుట్ట దాఖలు చేశారు. ఛైర్మన్ గ్రంధియానాదిశెట్టికి అత్యంత సన్నిహితుడు నిర్మించిన 'బృందావనం కాలనీ' వ్యవహారంపై ఛైర్మన్, కమీషనర్ మధ్య విబేధాలు తలెత్తాయి. కాలనీలో మురుగు నీరు వెళ్లే వసతి ఏర్పాటు చేయమని ఛైర్మన్ కోరితే, ఆ ప్రతిపాదనలను మునిసిపల్ కమీషనర్ పట్టించుకోలేదు. కమీషనర్ మీద పంతంతో ఛైర్మన్ ఈ కాలనీకి జన్మభూమిలో సిమెంటు రోడ్లు మంజూరు చేయగా, కమీషనర్ ఈ వ్యవహారమై హైకోర్టును ఆశ్రయించి 'స్టే' పొందారు. కమీషనర్, ఎమ్మెల్యే చెప్పినట్లు నడుస్తున్నాడని ఛైర్మన్ ఆరోపిస్తుండగా కమీషనర్ అమాయకుడని తెలుగుదేశం కౌన్సిలర్లు ఆయన్ను సమర్థిస్తున్నారు. ఎవరైనా వీధిదరి గొడవ తెలియనివాళ్లు ఛైర్మన్ ఈ పని చేయమన్నారని కమీషనర్ వద్దకు వెళ్తే ఆయన చేయనని, కమీషనర్ సంతకం పెట్టమన్నారని ఛైర్మన్ దగ్గరకు వెళ్తే ఆ ఫైళ్ల మీద ఆయన సంతకం పెట్టడం లేదు. ఆగస్టు 20తేది జరిగిన మునిసిపల్ సమావేశంలో నీటి సమస్య విషయమై ఛైర్మన్, కమీషనర్ మధ్య జగడం జరిగింది. ఈ కుమ్ములాటల్లో కావలిలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుంది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ వ్యవహారాన్ని సర్దుబాటు చేసే వరకు ప్రజలకు తిప్పలు తప్పేట్లు లేవు.

అధ్వాన్నమైన 'పుర' పాలన

కరవు బృందం వచ్చింది వెళ్లింది

ఉదయగిరి నియోజకవర్గంలో బుధవారం పర్యటించిన కరవు బృందానికి ఎండిపోయిన పండ్ల తోటలు, బీటలు వారిన చెరువులు, కుంటలు, వాడిపోయిన పంటపొలాలు స్వాగతం పలికాయి. ఢిల్లీనుండి ప్రత్యేకంగా వచ్చిన అధికార్లు శంకరనారాయణ, బాబూరాం, జయకృష్ణలు చెప్పుల్లో కాళ్లు పెట్టుకొని హడావిడిగా, ఆతృతగా జరిపిన నుడిగాలి పర్యటనలో పలుచోట్ల నిరసనలు, ఘోరావ్‌లు చోటుచేసుకొన్నాయి. గ్రామాలలోని రైతులు వర్షాభావ పరిస్థితుల వల్ల ఏర్పడ్డ కష్టనష్టాలను కేంద్ర బృందానికి చెప్పుకొందామంటే వారికి తెలుగు రాకపోయే. తెలుగులో చెప్పిన సమస్యలు ఇంగ్లీషులో తర్జుమాచేసి చెప్పేందుకు స్థానిక అధికార్లు ఆసక్తి చూపక పోవడంతో రైతులు నిరాశతో నిట్టూర్చారు. వరికుంటపాడు మండలం జడదేవిలో ఎండిపోయిన చెరుకు తోటను కేంద్రం నుండి వచ్చిన అధికార్లు క్షుణ్ణంగా ఎందుకు ఇలా ఏర్పడిందని తెలుసుకొనేందుకు ఆసక్తి చూపినా వారికి సవివరంగా చెప్పేందుకు ఏ అధికారి ముందుకు రాలేదు. పాపం కలెక్టరు కాస్త చొరవ తీసుకొని రైతుల నుండి తెలుగులో తెలుసుకొని ఇంగ్లీషులో తర్జుమా చేసిచెప్పటం కనిపించింది. అంతకు మునుపు నర్రవాడలో జిల్లా వ్యాప్తంగా ఏర్పడ్డ కరవు స్థితిగతులపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కరవు బృందంలోని అధికార్లు తిలకించారు. అక్కడ కూడా కలెక్టరే చొరవ తీసుకొని అన్ని శాఖల భాద్యతలు నెత్తిన వేసుకొని సవివరంగా చెప్పటం కనిపించింది. ఆయా శాఖలకు సంబంధించిన సంబంధిత అధికార్లు ప్రోటోకాల్ ప్రకారం వచ్చాం మాకేమి సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించటం కనిపించింది. వరికుంటపాడు ఎమ్మార్వో అయితే అధికార్లు వచ్చిన అరగంటకు ప్రభుత్వ కార్యదర్శిలా వచ్చి నిలబడ్డాడేతప్ప తన బాధ్యత ప్రకారం అధికార్లకు స్థానికంగా ఏర్పడ్డ సమస్యల్లో వివరాలు అందించ లేకపోయాడు. అలాగే ఎండిపోయిన పండ్లతోటలు గురించికూడా ఆ శాఖ అధికార్లు సరైన రీతిలో వివరించలేక పోయారు.

ఉదయగిరి మండలం దాసరు

తొరవ 8వ పేజీలో



నెల్లూరు చిన్నబజారులోని రాఘవేంద్రస్వామి సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం, ఇక్కడే వెన్న, ద్రాక్షలతో రూపొందించిన వినాయకులను చూడవచ్చు.

నెల్లూరు ముచ్చట్లు

సుబ్బరామిరెడ్డి జన్మదినం

నెల్లూరీయుడు, రాజ్యసభ సభ్యుడు తిక్కవరపు సుబ్బరామిరెడ్డి జన్మదినం ఈ నెల17తేది ఉదయం గొప్ప ఆధ్యాత్మిక పండుగలా విశాఖపట్నంలోని కళాభారతి ఆడిటోరియం, సాయంత్రం గురజాడ కళాక్షేత్రంలో జరగబోతూంది. ప్రముఖ పీఠాధి పతులు విశ్వంయోగి విశ్వంజీ, స్వరూప నందేంద్ర, శివభక్తుడు స్వామిజీ, కృష్ణయాజీ, సుందర్శనాచార్య, విశాఖ జామియా మసీదు అధ్యక్షుడు డాక్టర్ ఎంఎఫ్ రెహమాన్, రెవరెండ్ ఫాదర్ పి. జోసఫ్‌లను ఈ సందర్భంగా సుబ్బరామిరెడ్డి సన్మానిస్తారు. సాయంత్రం గురజాడ కళాక్షేత్రంలో జరిగే సభలో పిసిసి అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ రావు, ఎమ్పీలు డాక్టర్ సినారె, జైపాల్ రెడ్డి, డాక్టర్ దాసరి నారాయణరావు, మాజీ ఎమ్పీలు జి. వెంకటస్వామి, పి. మల్లికార్జున్, సహజకవి ఎంఎస్. రెడ్డి, సినీ నటుడు రాజశేఖర్, జీవిత, బ్రహ్మానందం, తదితరులు పాల్గొంటారు. సభా నిర్వహణ బాధ్యతను పద్మశ్రీ తుర్లపాటి కుటుంబ రావు చూస్తారు. సుబ్బరామిరెడ్డి అభిమానులను ఈ కార్యక్రమాలకు తరలి రమ్మంటున్నాడు నిర్వాహకుడు వంశీ రామరాజు.

కిలో వంకాయలు 20 రూపాయలే!

వర్షాభావ పరిస్థితుల మూలంగా కూరగాయల రేట్లు కొండెక్కి కూర్చున్నాయి. నెల్లూరీయులు ప్రీతికరంగా తినే వంకాయల ధర కిలో ఇరవై రూపాయలు పలుకుతుంది. పచ్చి మిరప కాయలు. కిలో 13, ఉల్లగడ్డలు14, క్యారెట్ 14 రూపాయలు నిలబెట్టి అమ్ముతున్నాయి. ఈ మధ్య కాలంలో వంకాయల ధర ఇంతగా పెరిగిన దాఖలాలు లేవు.

ఐక్య పరిరక్షణ వేదిక రాస్తారోకో

ఈ నెల రెండవ తేది విద్యుత్ భవన్ వద్ద శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న రొయ్యల రైతులపై పాశవిక లాఠీఛార్జిని నిరసిస్తూ14తేది (రేపు) జాతీయ రహదారిపై ఏడు ప్రాంతాల్లో రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ రంగ ఐక్య పరిరక్షణ వేదిక నాయకులు చెప్పారు. సిపిఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డిసిసి అధ్యక్షుడు సివి. శేషారెడ్డి మాట్లాడుతూ రాస్తారోకో కార్యక్రమం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు జరుగుతుందన్నారు. ఈ లాఠీఛార్జి వెనుక జిల్లా మంత్రి చంద్రమోహన్‌రెడ్డి హస్తముందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జక్కా వెంకయ్య మాట్లాడుతూ సారా వ్యతిరేక ఉద్యమంలో పోలీసుల లాఠీ దెబ్బలు తినిసిపిఎం ఆఫీసులో చంద్రమోహన్‌రెడ్డి సేదదీరిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఈ రాస్తారోకో కార్యక్రమానికి ప్రజలు సహకరించాలన్నారు. చంద్ర రాజగోపాల్, నారు కృష్ణయ్య, చిట్టేటి రమణారెడ్డి , హరికిషోర్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జీపు అమ్మబడును

93 మోడల్ మహీంద్ర జీప్ (MN540) 3 డోర్స్, ఫైబర్ బాడీ, మంచి కండీషన్‌లో వున్నది 2008 వరకు లైఫ్ టాక్స్ కట్టి వున్నది అమ్మబడును.

వివరములకు

ఫోన్: 306487

సంప్రదించండి

బియిడి ఎంట్రెన్స్‌లో ర్యాంకులు

పోటీ పరీక్షలకు సంబంధించి ఏ అర్హత పరీక్ష జరిగినా అందులో నెల్లూరు కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందినవారు ర్యాంకులు తెచ్చుకోవడం రివాజుగా మారింది.12తేది ప్రకటించిన బియిడి ఎంట్రెన్స్ టెస్ట్‌లో కుట్టి, రాజు బియిడి కోచింగ్ సెంటర్లలో శిక్షణ పొందినవారు కొన్ని ర్యాంకులు సాధించారు. కుట్టి విద్యార్థులు డి.ప్రతాప్ (మ్యాథ్స్‌లో 17వ ర్యాంకు), జి.మధుమోహన్‌రావు (ఫిజిక్స్‌లో 17వర్యాంకు), సాధించారు. రాజు కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులు సోషల్ స్టడీస్ విభాగంలో 23, 172, 202, 203, 328, 498ర్యాంకులు పొందారు.

మునిసిపాలిటి నీటిపన్ను చెల్లించాలట!

మంచినీటి పన్నును సకాలంలో చెల్లించకపోతే మంచినీటి పైపు కనెక్షన్లు కట్ చేస్తామని కమీషనర్ సోమిరెడ్డి హెచ్చరించారు. నెల్లూరు మునిసిపాలిటీలో కోటి రూపాయలకు పైగా మంచి నీటి సెస్సు బకాయివుందని, ఇందు కోసం ప్రత్యేకంగా వసూళ్ల కార్యక్రమం ప్రారంభించ బోతున్నామని తెలిపారు. ఇంటి పన్నులు చెల్లించని వారు కూడా సకాలంలో పన్నులు చెల్లించి, చట్టపరమైన ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కమీషనర్ కోరారు.

సామాన్యులు పన్నుకట్టకుంటే ఒప్పుకోనంటున్నారు కమీషనర్‌గారు. కాని నెల్లూరు స్పిన్నింగ్ మిల్ స్థలాన్ని ప్లాట్లుగా విభజించిన రిత్విక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ప్రాపర్టీ, వాటర్ టాక్స్‌లు కలిపి 24లక్షలు చెల్లించకుండానే ఆ స్థలం లేఅవుట్‌ను మునిసిపాలిటి ఆమోదించడమేమిటి సార్! డబ్బున్న వారికో న్యాయం; డబ్బులేని వారికో న్యాయమా?

జయలలిత దిష్టిబొమ్మ దగ్ధం

కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని నానా మాటలంటున్న తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత దిష్టి బొమ్మను 9తేది గాంధీబొమ్మ వద్ద మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఇందిరాభవన్ నుంచి గాంధీ బొమ్మ వరకు ఊరేగింపుగా వెళ్లి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పందిళ్లపల్లి అరుణమ్మ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పద్మావతమ్మ, నిర్మలమ్మ, షమీమ్, జయమ్మ, సరోజనమ్మ, కాంతమ్మ, రజని, యూత్ కాంగ్రెస్ రాష్ట్రప్రధాన కార్యదర్శి హరిబాబు యాదవ్, కౌన్సిలర్ బాలసుధాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



రాణాప్రతాప్ సెంటర్‌లో వినాయక చవితి సందర్భంగా గుమ్మడి కాయలతో అష్టలక్ష్మిల విగ్రహాల ప్రతిష్ఠాపన

డాక్టర్స్ స్పెషల్‌లో సవరణ

గతవారం `జమీన్‌రైతు' డాక్టర్స్ స్పెషల్ పేజీ-IIIలో `నరేంద్రనాథ్‌రెడ్డి ఇఎన్‌టి ఆస్పత్రి నవ్యతకు ప్రతిరూపం' శీర్షికతో ప్రచురితమైన వార్తలో డాక్టర్ పేరు డాక్టర్ వైఎన్. రెడ్డిగా అర్థం చేసుకోమనవి. ఈ సందర్భంగా ప్రచురితమైన వార్తలో డాక్టర్ వైఎన్. రెడ్డిగారికి ముందు ఇఎన్‌టి స్పెషలిస్టులు నెల్లూరులో లేరని వ్రాశాం. కాని ఈ విషయం తప్పు. ఆయనకు ముందు డాక్టర్ సంజీవరావు, డాక్టర్ హరిశ్చంద్రారెడ్డిలు టౌన్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాం.

-సంపాదకుడు

నంబర్ ప్లేట్ల బిగింపుకు కలెక్టర్ అనుమతించారట

గతవారం జమీన్ రైతులో `నంబర్ ప్లేట్ల మాయాజాలం' శీర్షిక పేరిట ప్రచురితమైన వార్తకు సెంట్రల్ కమర్షియల్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా సంస్థ ఎగ్జిక్యూటివ్ ఫీల్డ్ ఆఫీసర్ టివి. సునీల్ కుమార్ వివరణ పంపారు. గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర సర్వే నిర్వహించి నంబర్ ప్లేట్లు ఇవ్వమని ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఇచ్చిన అనుమతుల మేరకు జిల్లాకలెక్టర్ తమకు ఈ పని అప్పగించారన్నారు.

జిల్లాలోని లక్షలాది గృహాలకు నంబరు ప్లేట్లు బిగింపుకు బహిరంగ టెండర్ పిలిచి, పని అప్పజెప్పకుండా సెంట్రల్ కమర్షియల్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియాకు ఏక పక్షంగా ఈ పని కలెక్టర్ ఎందుకు అప్పగించాడో అర్థం కావడం లేదు. దీని వెనుక ఏదైనా అర్థంకాని మతలబు ఉందా?

ఉచిత వైద్యశిబిరం

నెల్లూరు గాంధీ నగర్‌లోని కస్తూరిబా ఆర్థోపెడిక్ అండ్ ఆక్సిడెంట్ కేర్ హాస్పిటల్ 15తేది గూడూరులో ఎముకలు, కీళ్లు, నరాలు, వెన్నెముక వ్యాధులకు సంబంధించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తూంది. మునిసిపల్ ఆఫీసులో జరిగే ఈ శిబిరాన్ని గూడూరు మునిసిపల్ ఛైర్మన్ శ్రీమతి కల్పలత ప్రారంభిస్తారు.ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్లు ఆర్. వెంకటేష్, భాస్కరరావు, ఫిజియోథెరపిస్టులు ఆర్. విజయ, కుమారి పావని పాల్గొని వ్యాధి గ్రస్తులను పరిశీలించి, ఉచితంగా మందులిస్తారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోమంటున్నారు డాక్టర్ వెంకటేష్.

తరువాయి 7వ పేజీలో

సణుగుడు

2వ పేజీ తరువాయి

దేశం ప్రభుత్వంలో మంత్రిత్వం ఒక రాజకీయ శాపమే తప్ప, వరం కాదు అని అర్థం చేసుకోవడానికి.

ఆరునెలలు గడుస్తున్నా, ఒక్క ఎమ్మెల్యే కూడా ఆయనతో సఖ్యతకు సిద్ధం కావడం లేదు. మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి తనతో పాటు అయిదుగురు ఎమ్మెల్యేలతో ఒక ప్రత్యేక వర్గం నడపడంలో సఫలీకృతం అవుతున్నాడు. చంద్రమోహన్ రెడ్డి తల క్రిందులు తపస్సు చేసినా ఈ వర్గంలో చీలిక రావడం లేదు. ఇందులో లేని పరసారత్నం అన్నా మంత్రితో వున్నాడా అంటే అదీ లేదు; ఆయనది అదొక లోకం; దానికి ఆయనే రాజు, ఆయనే మంత్రి. ఇటు ప్రభాకరరెడ్డిని, అటు చంద్రమోహన్‌రెడ్డిని సమ దూరంలో పెట్టి వినోదం చూస్తున్నాడు పరసా రత్నం.

తన పార్టీ ఎమ్మెల్యేలే తనను మంత్రిగా గుర్తించని దుస్థితిలో మంత్రిత్వ మాధుర్యం ఏమి అనుభవించ గలరు చెప్పండి? ఈ మానసిక యాతన చాలదన్నట్లు, మంత్రిత్వం వూడిపోతుంది అన్న ప్రచారాలు. పాపం చంద్రమోహన్ రెడ్డి.

***

ఒక్క అబద్ధం చెప్తే దాన్ని కప్పి పెట్టుకోవడానికి వెయ్యి అబద్ధాలు చెప్పవలసి వస్తుంది ఒక్కొక్కసారి; చిన్న చిన్న తప్పులు కూడా పెద్ద సమస్యలుగా మారుతుంటాయి. నెల్లూరు మహిళా డాక్టర్ యశోధర గారు అటువంటి సమస్యల సాలె గూడులో ఇరుక్కు పోయారు ఇప్పుడు.

ఇటీవల కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సదస్సులో తనకు జాతీయ అధ్యక్షుడు ఒక అవార్డు అందజేశారని పత్రికల వారికి వర్తమానం పంపింది ఆమె. మామూలుగా అయితే ఇటువంటి వార్తలపట్ల క్రాస్ చెకింగ్ వంటి అవసరమే రాదు. గుడ్డిగా ఆయా వ్యక్తులు పంపే ప్రెస్ స్టేట్‌మెంట్ ఆధారంగా వార్తలు వ్రాసేస్తుంటారు విలేఖర్లు. అయితే యశోధర గారి విషయంలో అందుకు విరుద్ధంగా జరిగింది. ఆమె పత్రికా ప్రకటన వచ్చిన వెంటనే, నెల్లూరు ఐఎంఎ ముఖ్యులు కొందరు, ఆమెకు ఎటువంటి అవార్డు రాలేదని పత్రికల వారికి ఫోన్లు చేసి మరీ చెప్పారు. దీనితో నిజా నిజాలు విచారించడం విలేఖరులకు తప్పనిసరి అయ్యింది. తీరా చూస్తే - వారు చెప్పిందే నిజం; ఆమెకు ఐఎంఎ సదస్సులో ఎవరు, ఎటువంటి అవార్డు ఇవ్వలేదు. ఆ వివరణే ఇచ్చింది జమీన్ రైతు.

మీకు నిజంగా అవార్డు వచ్చి వుంటే అందుకు రుజువుగా ఒక కాగితమో, పత్రమో చూపండి తల్లి అంటే ఆమె తరం కావడం లేదు. వుంటే కదా చూపడానికి? అట్లని అవార్డు రాలేదన్న వాదన మాత్రం అంగీకరించడం లేదు. మొత్తం నెల్లూరు టౌన్లో వున్న రాజకీయ వాదులను, డాక్టర్లను, ఐఎంఎ నిర్వాహకులను ఇబ్బంది పెట్టేస్తున్నారామె. జమీన్‌రైతు మీద లేని పోని అభాండాలు వేస్తూ, ఆరోపణలు చేస్తూ, అల్లరి చేస్తున్నారామె.

యశోధర గారు నిజంగా ప్రతిభావంతురాలైన లేడీ డాక్టరు; ఆమెకు ఒకరి అవార్డు అవసరమే లేదు; నిజానికి డాక్టర్లకు తమ దగ్గర చికిత్స పొందే రోగుల అభిమానం, నమ్మకం కంటే మించిన అవార్డు వేరేదీ వుండదు. ఈ వాస్తవం గ్రహించకుండా తప్పుడు ప్రచారాల కోసం పాకులాడడం తప్పు. యశోధర గారు తన తప్పు సరిదిద్దుకుంటే ఆమెకే గౌరవం.

తిరుగుబాట్లు

మొదటి పేజీ తొరవ

అలిగి కూర్చోవడం, ఆ తర్వాత అంతా సర్దుకపోవడం మామూలై పోయిందని; దానితో తమ అలుకలు, అసంతృప్తులకు ఎవరి దగ్గరా విలువ వుంతడం లేదని; ఇకనైనా చంద్రబాబుతో తాడోపేడో తేల్చుకోకపోతే లాభం లేదని వీరి తలపోత. ఈ కోవకు చెందిన ఎమ్మెల్యేలు ప్రతి జిల్లాలో కనిపిస్తున్నారు; కనీసం జిల్లాకు ఒకరైనా ఈ జాబితాలో కనిపిస్తున్నారు.

వీరిలో ఆదిలాబాద్ బోడా జనార్ధన్, వరంగల్ దయాకరరావులు ఇప్పటికే వీధినపడి పోయారు. గురువారం ఉదయం వరంగల్ నుంచి దాదాపు రెండు వేల మంది కార్యకర్తలు హైదరాబాద్ వచ్చి, ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో షామియానాలు వేసుకొని, తమ నేతకు పార్టీలో జరుగుతున్న అన్యాయంపై ఆందోళనకు దిగారు. అదే జిల్లాకు చెందిన మంత్రి కడియం శ్రీహరి వారి వద్దకు వెళ్లి సర్ది చెప్పడానికి చేసిన ప్రయత్నం ఫలించ లేదు. వీరిని ఇట్లానే వదిలేస్తే పార్టీ పరువు వీధులలో పడిపోతుందని భయపడి, దయాకర్‌రావును పిలిపించి, సర్ది చెప్పి పంపేశారు. నిజామాబాద్‌లో రాజీనామా చేసిన మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డికి అనుకూలంగా రెండు వారాల నుంచి బందులు, రాజీనామా ప్రహసనాలు కొనసాగుతున్నాయి. ముఖ్యమంత్రి - శ్రీనివాసరెడ్డి రాజీనామా చేసే పరిస్థితి కల్పించాడని, ఇప్పటికైనా ఆయనను మళ్లీ మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఈ ఆందోళనకారుల కోరిక. ఆయనకు మద్దతుగా నలుగురు వరకు జిప సభ్యులు, డజన్ల సంఖ్యలో సర్పంచులు, మండల సభ్యులు పార్టీకి రాజీనామా చేశారు.

తెలంగాణా తెలుగునేతలలో వున్న అసంతృప్తిని తొలగించడానికి ఈ విస్తరణ తలపెట్టాడు ముఖ్యమంత్రి. కాని అదే తెలంగాణా విస్తరణ మీద ఆగ్రహంతో వుడికి పోతున్నది. బోడా జనార్ధన్, దయాకర్‌రావులతో పాటు మంత్రి పదవి ఆశించి భంగపడిన వారంతా కారాలు, మిరియాలు నూరుతున్నారు. రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే చంద్రశేఖరరావుకు పదవి ఇవ్వనందుకు నిరసనగా ఆ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు తన పదవికి రాజీనామా చేశాడు. వీటన్నిటి కంటే విచిత్రం - ముఖ్యమంత్రికి ఎంతో సన్నిహితుడైన హోంమంత్రి దేవేంద్రగౌడ్ కూడా అలుకపాన్పు ఎక్కడం. తనను హోం నుంచి తప్పించి, పంచాయతీరాజ్ శాఖ ఇవ్వాలని కోరారట ఆయన. కాని ఎందువల్లనో అది వాగం జనార్ధన్‌రెడ్డికి దక్కింది. హోం శాఖలో ఎక్కువ కాలం వుంటే పక్షపాతాలకు శాశ్వత శత్రువుగా మారవలసి రావడం వల్ల ఆ శాఖ పట్ల సీనియర్ నేతలెవరూ ఆసక్తి చూపడం లేదు. దేవేంద్ర గౌడ్ కూడా దీనిని వదిలించుకోవాలని చాలా కాలం నుంచి ఎదురు చూస్తున్నారు. అది జరగక పోవడంతో అలకపాన్పు ఎక్కి, గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశానికి కూడా గైర్హాజరు అయ్యారాయన.

మరొక ప్రక్క, కోస్తా, రాయలసీమ జిల్లాలలోనూ ఇదే పరిస్థితి నెలకొని వుంది. కర్నూలు రాజకీయాలలో భూమా నాగిరెడ్డి, ఎస్.వి.సుబ్బారెడ్డిల కుటుంబం చాలా కాలం నుంచి అసంతృప్తితో వుంది. ఒక దశలో సుబ్బారెడ్డి గారు తిరుగుబాటుకు కూడా పథకం వేశారు. అయితే భూమా మీద వుండే క్రిమినల్ కేసులను చూపించి, భయపెట్టి వారిని మచ్చిక చేసుకున్నాడు ముఖ్యమంత్రి. ఇప్పుడు వారు మళ్లీ తమ నిరసనలు మొదలు పెట్టారు. గోదావరి జిల్లాలలోనూ కలకలంగా వుంది.

వీరి కోపం తాటాకు మంటతో సమానమా లేక నిజంగానే అమీ తుమీ తేల్చుకోవడానికి సిద్ధపడుతున్నారా అన్నది మరికొంత కాలం గడిస్తే కాని తెలియదు. కొంత కాలం అంటే ఎంత కూడా తెలియదు.

పరిజ్ఞానం

2వ పేజీ తొరవ

చేసుకోవాలి. క్రయోజనిక్ ఇంజన్ల తయారీకి మన శాస్త్ర వేత్తలు చేస్తున్న ప్రయోగం ఫలించి, దాని పరీక్ష కోసం ప్రకటన, ప్రచారం లేకుండా ఇందులో వాడి వుండవచ్చు. ఇది దిగ్విజయమైంది కాబట్టి రేపు జిఎస్‌ఎల్‌వి ప్రయోగాలు మరింత సులభతరం కాబోతాయి.

శ్రీహరికోట కేంద్రానికి సతీష్ ధావన్ కేంద్రంగా నామకరణం చేసిన తర్వాత జరిపిన తొలి ప్రయోగం ఫలించినందుకు అక్కడి శాస్త్రవేత్తలందరూ పరమానందంలో మునిగి తేలుతున్నారు; వారి సంతోషంలో పాలుపంచుకోవడానికి యావత్ దేశం సిద్ధంగా వుంది.

నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తొరవ

సాయినామ సంకీర్తన


నెల్లూరు మినీ బైపాస్ రోడ్డులోని సాయిబాబా మందిరంలో అఖండ సాయినామ సంకీర్తన 14తేది ఉదయం మొదలై, 15 తేది ఉదయం6గంటల వరకు కొనసాగుతుంది. సాయిబాబా భక్తులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు నిర్వాహకులు.

మరణం

తమిళనాడు యువశక్తి నాయకుడు, తెలుగు చిత్రాల నిర్మాత, దర్శకుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తండ్రి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణమ్మ బావ , పిచ్చిరెడ్డి 62, హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆదివారం గాయపడి, బుధవారం చనిపోయారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబానికి మా సానుభూతి.

జమీన్‌రైతు
పెంకటరమణ విలాస్ బిల్డింగ్,
మాగుంట, నెల్లూరు. ఫోన్: 327354
చందా
సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు
చెక్కు ద్వారా చందా చెల్లించదలచిన వారు అదనంగా బ్యాంక్ కమీషన్ రూ.40లు కలిపి పంపండి.

ద్వితీయ వర్ధంతి



కీ॥శే॥ శ్రీ జక్కారంగారెడ్డి

(మరణం : 18-09-2000)

మహనీయుని దివ్యస్మృతికి మా భాష్పాంజలి.

జక్కాకామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా రాధాకృష్ణారెడ్డి

జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసులురెడ్డి

జక్కా శివనారాయణరెడ్డి

మరియు కుటుంబ సభ్యులు

విధి `లిఖితం' వాస్తు `బలీయం'!

* విధి, వాస్తు రెండూ కలిసి శ్రీకృష్ణ దేవరాయల స్థితిని చివరి దశలో అవనతం చేశాయా?

శ్రీకృష్ణశర్మ చెన్నై

శ్రీ వెంకటేశ్వరస్వామి పరమభక్తుడైన కృష్ణరాయల చివరి దశ `మనఃక్షోభ'లో ముగిసిందంటే కేవలం విధి వల్లే! విజయనగర నిర్మాణాల్లో రాయలు వాస్తును సరి చూసుకోకపోవడం మరో కారణం. అందువల్లే `శక్తివంతమైన' ఒక్క విరూపాక్ష దేవాలయం తప్ప తక్కినవన్నీ శిథిలమై పోయాయి.

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పాగతోట సెంటర్, నెల్లూరు - 1

* శూన్యంలో భూమి పరిభ్రమిస్తోంది. అలాంటి భూమి స్థిరంగా ఉండదు కదా? అలాంటప్పుడు మనకు గృహ విషయంలో వాస్తు పద్ధతులు అవసరమా?



నెల్లూరు సవిత ఎంప్లోయీస్ అధినేత ప్రభాకరరావు కుమార్తె స్రవంతి, కృష్ణమోహన్‌ల వివాహం ఆగష్టు 18తేది బిసికెసి కళ్యాణమండపంలో జరిగింది.

సోలా బానకీదేవి నెల్లూరు

భూభ్రమణం `సూక్ష్మ' దృష్టికి తప్ప కనిపించదు. అంచేత పదార్థమైన భూమి స్థిరంగా ఉన్నట్లే లెక్క. అందువల్ల భూమికి దిక్కులున్నాయి. వాస్తు, సైన్సు శాస్త్రం. మానవుల ఆరోగ్య, ఆర్థిక స్థితుల మెరుగుకు ఏర్పడిన శాస్త్రం. అంచేత గృహ నిర్మాణంలో వాస్తు పాటించడం చాలా అవసరం.

* వాస్తు యంత్రం పెట్టుకున్న తర్వాత మా పరిస్థితి చాలా వరకు మారింది. కారణం ఏమిటో?

ఎస్.విజయకృష్ణమూర్తి కావలి

యంత్రం మంత్రయుతమైనది. బీజాక్షర సమన్వితం. దైవ సహాయం అందువల్ల మీకు క్షేమం సమకూరింది.

* గృహనిర్మాణంలో శాస్త్రజ్ఞుడి పర్యవేక్షణ ఏ సమయంలో అవసరం?

తులసి బాలకృష్ణ గుంటూరు

మంచి ప్రశ్న. స్థలం ఎన్నిక, ప్లాన్ మార్కింగ్, ఫౌండేషన్, లింటల్ స్థాయి, ద్వార నిర్మాణం సమయాల్లో శాస్త్రజ్ఞుడిని పిలవడం అవసరం. ఇలా చేయడం వల్ల వాస్తు లోపాలు ఏర్పడవు.

* రంగుల నవరత్నాలు ఎందువల్ల ధరించాలి? రత్నాలకు అంత ప్రభావం వుందా?

ఎం.కృష్ణమాచారి విజయవాడ

రంగుల ప్రభావాల్ని ఈతరం శాస్త్రజ్ఞులు కూడా ఒప్పుకున్నారు. ప్రాచీన శాస్త్ర నిర్ధారణ జరిగిందంటే అందుకు ప్రాచీన శాస్త్రజ్ఞుల పరిశోధన ఎంతైనా వుంది. అందువల్ల రత్నాల ప్రభావాన్ని మనం నమ్మితీరాలి.

ఉదాహరణకు మీ జీవిత అధిపతి `శని' అయినప్పుడు మానసిక స్థితిలో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా అపశ్రుతులుంటాయి. `నీలం' ధరించిన తర్వాత మీరు వీటి నుంచి చాలా వరకు `రిలాక్స్' అవుతారు.

* మా యింటి ప్లాను పంపిస్తున్నాను. దయచేసి మా అనుమానాలు తీర్చండి?

బి.రమణయ్య నల్లమడుగు

మొదట వాయువ్యాన్ని సరిదిద్దుకోండి. మీ యింటికి రోడ్డు సింహద్వారాన్ని గూర్చి మీరు వివరించి వుంటే బాగుండేది. ప్లానులో చాలా వాస్తు లోపాలున్నాయి.

* నేను డిగ్రీ విద్యార్థిని. చాలా బాధల్లో ఉన్నాను. మాయిల్లు దక్షిణం వాకిలి. నా సమస్యకు పరిష్కారం చెప్పండి?

దుర్గాకిరణ్ నెల్లూరు

మీయింటి ప్లాను పంపలేదు. మీయిల్లు ఒకసారి చూపించండి. మీరు పుష్యరాగం పెట్టుకోవడం సరికాదు. `మరకతం' ధరించాలి.

* మా యింట్లో నైరుతిలో ఖాళీ స్థలం ఉంది. అక్కడ గది కట్టి వంట చేయవచ్చా?

టి.వి.ప్రశాంత్ నెల్లూరు

ఆ స్థలంలో గది/నిర్మాణం మంచిదే! అయితే వంట చేయకూడదు.



బిసి ఉద్యోగుల సంఘం జిల్లా మహాసభలో ప్రసంగిస్తున్న ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆరంబాకం చంద్రశేఖర్.

జిల్లావార్తలు

5పేజీ తొరవ

వల్ల ఎమ్మా నిధులు లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పనులు నిరుపయోగంగా తయారయ్యాయి. 1993-94 నుండి ఎమ్మా నిధులతో నిర్మించిన పనులు యిప్పటికి అసంపూర్తిగా వున్నా అధికారులు తన దృష్టికి తీసుకరాలేదని, ఇంజనీర్లు ప్రభుత్వం మార్గదర్శక సూత్రాలను పాటించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మా నిధులు పొంది, కొంతవరకు జరిగి ఆగిపోయిన పనులకు ప్రస్తుత ఎమ్మా నిధులు పొందవచ్చన్నారు. గోనుపల్లిలో బస్‌షెల్టర్, పొదలకూరులో షాదీమంజిల్, మరుపూరులో కమ్యూనిటీ హాల్ మరికొన్ని చోట్ల సిమెంటు రోడ్లు అసంపూర్తిగా వున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శక సూత్రాల ప్రకారం శిలాఫలకాలపై తన పేరు పెద్ద అక్షరాలతో రావాలని, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు విస్మరిస్తున్నారని, ఇటువంటి అధికారులపై చర్యలకు సిఫార్సు చేస్తానన్నారు. జిల్లా దేశం అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, రాపూరు మార్కెట్ కమిటి అధ్యక్షుడు గోసు రాఘవరెడ్డి, పొదలకూరు మండల దేశం అధ్యక్షుడు వెంపులూరు పుల్లయ్యగౌడ్, కార్యకర్తలు ఎమ్మా వెంట పర్యటనలో పాల్గొన్నారు.

మడవకట్టు ఎన్నికలకు సిద్ధం

సర్వేపల్లి నియోజకవర్గంలోని జాఫర్‌సాహెబ్ కెనాల్, సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ ఛానల్ ఎన్నికలకు నాయకులు సిద్ధమవుతున్నారు. గతంలో జాఫర్ సాహెబ్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ అధ్యక్షునిగా దివంగత బక్కా రంగారెడ్డి, తర్వాత ఎం.గోపాల్‌నాయుడు పని చేశారు. ప్రస్తుతం తోటపల్లిగూడూరు మండలం దేశం నాయకుడు కొత్తకోడూరు గ్రామానికి చెందిన కావలిరెడ్డి రవీంద్రరెడ్డి దాదాపు ఖాయమన్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల మంత్రి పర్యటనలో నీటి సంఘ ఎన్నికలపై సమాలోచనలు జరిగాయి. తాలుత మంత్రి సోదరుడు శ్రీనివాసులురెడ్డిని ప్రతిపాదించారు. బంధుత్వం అడ్డు వస్తుందన్న కారణంగా రవీంద్రరెడ్డికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఇక డైరక్టర్లుగా ఎవరెవరిని నిలపాలన్న సమాలోచనలు జరుగుతున్నాయి. మాచర్లవారిపాళెంలో మారంరెడ్డి గోపాలిరెడ్డికి సీటు రిజర్వు అయ్యింది. వెంకన్నపాళెం గోపాల్ నాయుడు, చెన్నపల్లిపాళెం వెంకట రమణారెడ్డి, చింతోపు రమణారెడ్డి పేర్లు వినవస్తున్నాయి. పరిగొంతలో గంధవరపు వెంకటసుబ్బారెడ్డి రైతాంగం అంతా తన పేరే ప్రతిపాదిస్తున్నందున తాను రంగంలో ఉంటానంటున్నాడు. కామిరెడ్డి దయాకర్‌రెడ్డి (బాబిరెడ్డి) వెంకటసుబ్బారెడ్డికి అంతతేలిగ్గా యిచ్చేటట్లు లేదు. శ్యాంసుందర్‌రెడ్డి అనే నాయకుడు ఈ డైరక్టరు పదవిపై మోజుతో ఉన్నాడు. అట్టా ఇట్టా చేరి చివరకు తటస్థంగా ఉన్న కోడూరు చినబాబయ్య తన్నుకొని పోయినా ఆశ్చర్యపడాల్సింది లేదు. ఈదూరు గ్రామంలో కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ ఛానల్‌కు తిరిగి దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి పేరు వినవస్తూంది. అయితే ఈ పదవి నిర్వహించడానికి ఆయన విముఖత వ్యక్తం చేస్తున్నాడు. ఇక కాంగ్రెస్ వైపు నుంచి పోటీ ఇవ్వగలమని, ఆ పార్టీ నాయకులు అంటున్నారు. మాయాబజారు సినిమాలో శశిరేఖ వేషంలో ఘటోత్కచుడు అందరిని ఏడిపించినట్లుగా తెరమీదికి పోట్లపూడికి చెందిన చిల్లకూరు సుధీర్‌రెడ్డిని జాఫర్ సాహెబ్ డిస్ట్రిబ్యూటరీకి నిల్పాలన్న ఆలోచన ఆ పార్టీ నాయకుల్లో వుంది. సుధీర్ రెడ్డి మాత్రం మౌనంగా వున్నాడు. అధిష్టానం బలవంతం చేస్తే అనుచరులను తయారుచేసుకొని హడావిడి మాత్రం చేస్తాడన్న భయం అందరిలో వుంది. మాచర్లవారిపాళెంకు చెందిన నాయుడు వెంకటనర్సారెడ్డిని కూడా తెరమీదకు తేవాలన్న ప్రయత్నం కూడా జోరుగా జరుగుతోంది. మొత్తం మీద మడవకట్టు ఎన్నికల వాతావరణం సర్వేపల్లిలో జోరందుకోనుంది.

కంటి తుడుపు కోసమే కేంద్రబృందం పర్యటన

కేంద్ర కరవుబృందం ఎన్నిసార్లు తిరిగినా కేవలం కంటితుడుపు కోసమేనని, గత ఏడాది కూడా ఇలాగే పర్యటించి చిల్లిగవ్వకూడా నిధులు విడుదల చేయలేదని జడ్పీఛైర్మన్ పి. చెంచల్‌బాబు యాదవ్ ధ్వజమెత్తారు. దుత్తలూరు మండలం నర్రవాడలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన కరవు స్థితిగతులపై కరవుబృందానికి ఒక నివేదిక సమర్పించి మాట్లాడారు.గత ఏడాది వచ్చిన కరవుబృందం ఇక్కడ ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను చూసి రైతులతోపాటుగా అధికార్లుకూడా కంట తడిపెట్టి సానుభూతి వ్యక్తం చేశారని కేంద్రానికి చేరుకోగానే కరవు గురించిన నివేదిక కేంద్రానికి సమర్పించినా పైసా నిధులు కూడా విడుదల చేయలేదన్నారు. అధికార్లు, ప్రభుత్వం చేసిన ప్రకటనలు నమ్మి ఉదయగిరి ఏరియాలో రైతులు స్వంత ఖర్చుతో ఇన్‌వెల్ బోర్లు వేసుకొన్నా ఇప్పటి వరకు వారికి ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వలేదన్నారు. ఈ దఫా అయినా అలా జరగకుండా తక్షణమే 10కోట్లు నిధులు విడుదలచేయాలని, నాలుగువందల బోర్లు వేయాలని ఆయన అధికారులను కోరారు. దుత్తలూరు జడ్పీటిసి వైటి నాయుడు ప్రసంగిస్తూ మేఘాలు కమ్మి వర్షాలు రైతుల్ని ఊరిస్తున్నాయేతప్ప చినుకు రాలటం లేదని పరిస్థితి ఇలాగే సాగితే వలసలే శరణ్యమని అన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో ఈ ప్రాంతీయులను ఆదుకోవాలన్నారు.

లంచమిస్తేనే వైద్యమన్నందుకు దాడి

పొదలకూరు మండలం అల్లూరి గ్రామంలో పెంచలయ్య అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన పశువుల ఆస్పత్రి అటెండర్ నరసింహులుపై దాడిచేసి గాయపరిచాడని పోలీసులు తెలిపారు. పెంచలయ్య తన దూడకు జబ్బు చేయడంతో సోమవారం ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి అటెండర్ నరసింహులు వైద్యంచేయడానికి డబ్బులివ్వమని అడిగాడని, ప్రభుత్వాసుపత్రిలో డబ్బులు యివ్వడమేమిటని పెంచలయ్య, నరసింహులును ప్రశ్నించగా వారిమధ్య వాదన పెరిగి తగాదాగా మారింది. నరసింహులు పైపు గొట్టంతో పెంచలయ్య తలపై కొట్టగా అతని తలకి బలమైన గాయమయ్యింది. ప్రభుత్వాసుపత్రిలో లంచమడిగిన వారిని ఈ పనిచేస్తే బాగుంటుందేమో?

సిగపట్లు

5వ పేజీ కొరవ

పల్లెల్లో సాగునీరులేక నిలువునా ఎండిపోయిన పంట్లతోటలు, వాడిపోయి రాలిపోయిన నిమ్మకాయలను కేంద్రబృందం పరిశీలించింది. జడదేవి, దుత్తలూరు, దాసరుపల్లెలలో ఎండిపోయిన చెరువులను కూడా బృందం చూసింది. కేంద్ర బృందం వెంట జడ్పీ ఛైర్మన్ పి. చెంచల్ బాబు యాదవ్, జాయింట్ కలెక్టర్ రావత్, వ్యవసాయశాఖ కమిషనర్ సుధీర్ భట్టాచార్య, అడిషనల్ డైరక్టర్ నారాయణ చాదరి, పంచాయితీరాజ్, ఆర్‌ఎస్ డబ్ల్యూఎస్ ఎస్‌ఇలు రామచంద్రరావు, సుబ్రమణ్యంశాస్త్రులు, ఆర్డిఓ మస్తాన్‌రావు, జడ్పీటిసిలు వైటి నాయుడు, డి. రాఘవయ్య, మండలాధ్యక్షుడు షేక్ షబ్బీర్, పి. వెంగమ్మ, కంభం సోఫాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వయసే ఒక సొగసు

వయస్సులో ఉన్నప్పుడే అందాలు చూపాలి అలా చూపితేనే ప్రేక్షకులు మత్తులో చిత్తయి పోతారు. వయసు ఉడిగిన తర్వాత చూపించేందుకు ఏముంటుంది? చూపినా చూసేదెవరని బాలీవుడ్ తార తారాశర్మ అంటోంది. షారూక్‌తో కలసి పెప్సీ యాడ్స్‌లో నటించాక అందగత్తె తారాశర్మకు బాలీవుడ్‌లో సినిమా అవకాశాలు బాగానే వస్తున్నాయి.

తారాశర్మ

తారాశర్మ చాలా స్పీడ్ అమ్మాయి. లండన్‌లో స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో చదువుకొంది. తల్లి లండన్ పొరురాలు. తండ్రి ప్రతాప్‌శర్మ ఇండియన్. ఐటి కన్సల్టెంట్‌గా ఎదగాలనుకొన్న తారాశర్మ చివరికి సినిమా హీరోయిన్ అయ్యానంటుంది. హీరోయిన్ అయ్యాక అందాలు ఆరబోయక తప్పదు. ఈ వయస్సులో చూపకపోతే వయస్సు వచ్చాక ఈ అందాలు ఎవరు చూస్తారంటూంది డేర్ డెవిల్ ఇండో-లంతన్ బ్యూటీ తారా.

సినీ పరిశ్రమ చిత్రమైనది

బద్రి, బాచి, ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఇడియట్ చిత్రాల దర్శకుడు పూరిజగన్నాథ్ సినిమా రంగం అనేది తాడు మీద గడ పట్టుకొని నడిచే వాడి జీవితం లాంటిదన్నారు. నడుస్తున్నంత సేపు చప్పట్లు మార్మోగుతాయి. మధ్యలో పడితే ఇంతే సంగతులు. ఈ చివరి నుంచి ఆ చివరికి చేరితే ఆనందం. ఇక్కడ ఏది ఎవరికీ శాశ్వతం కాదు. వర్క్ వుంటేనే జీవితం లేకపోతే జీవితం కాదు. నాకెరీరే కాదు. ఎవరి కెరీరైనా ఇంతే. ఓసారి బద్రి సినిమా చూస్తున్నప్పుడు మధ్యలో ఓ ప్రేక్షకుడు థియేటర్ నుంచి బయటికి వెళ్లిపోయాడు. కాస్త సినిమా బోర్ కొట్టినా చూసే సహనం ఇవ్వాల్టి ప్రేక్షకుడికి లేదు. నేటి కుర్రాళ్లు షార్ప్. వాళ్లను పూర్తి స్థాయిలో సంతోషపర్చే చిత్రాలే వాళ్లకు నచ్చుతాయని ఇప్పటి ట్రెండ్ గూర్చి జగన్నాథ్ తన మనసులో మాట చెప్పుకొచ్చారు.



'ఖడ్గం'లో శ్రీకాంత్, సోనాలిబింద్రే

పెళ్లికి నేను రెడీగా ఉన్నా

టీచర్‌గా మారిన మాధురీ

14 ఏళ్లుగా వెండి తెరపై వెలిగిన హీరోయిన్ మాధురీ దీక్షిత్ అమెరికాలోని గుండె డాక్టర్ శ్రీరాంనెనె మనసు దోచుకొని అతని అర్ధాంగి అయ్యింది. ఇటీవల ఆమె నటించిన దేవదాసు చిత్రం హిట్ కావడంతో మరిన్ని అవకాశాలు ఆమె చేతికందుతున్నాయి. కాని ఆమె సంసార బంధంలో ఈ సినిమాలు చిచ్చు రేపుతుండడంతో వీటన్నింటికి తెరదించుతూ తాను ఏడాదికి ఒక్క చిత్రంలో మాత్రమే నటిస్తానని మాధురీ ప్రకటించింది. అమెరికాలో యాక్టింగ్ ప్రొఫెసర్‌గా పని చేసే అవకాశం వచ్చింది. అక్కడ ప్రతిభావంతులైన నటులను తయారు చేస్తానంది. కాబట్టి ఈ వార్త మాధురీదీక్షిత్ అభిమానులకు అశనిపాతమే.

నవరసాల `జానీ'

ఖుషీ తర్వాత ఒక్క సంవత్సరం గ్యాప్ తీసుకొని హీరో పవన్ కళ్యాణ్ స్వీయ దర్శకత్వంలో జానీ చిత్రాన్ని చాలా రహస్యంగా రూపొందిస్తున్నారు. సినిమా తీసే సమయంలో ఇంత రహస్యమేమిటని పత్రికల్లో వార్తలు రావడంతో ఈ సినిమా విషయాలు కొన్ని బయటకు

హైదరాబాద్ సినిమా వార్తలు

చెప్పారాయన. ఓ క్రిస్టియన్ కుర్రాడి కథే `జానీ' చిత్రం. మార్షల్ ఆర్ట్స్ కోచ్ అయిన అతను ఆత్మీయత కోసం పరితపిస్తుంటాడు. నాలుగైదు సంవత్సరాలుగా ఈ చిత్ర కథకు రూపకల్పన చేస్తూ వచ్చాను. సమాజంలోని కొన్ని వాస్తవ సంఘటనలకు ప్రేరణే ఈ చిత్రం. దర్శకత్వం చేయడం నాకు కొత్తకాదు. నా గత చిత్రాలకు నేనే స్వయంగా దర్శకత్వ శాఖలో జోక్యం చేసుకొని పనిచేసిన అనుభవం వుంది. చిన్నతనంలోనే కథలను తయారు చేసుకోవడం నాకు అలవాటుగా వుండేది. నాలోని ఆసక్తిని గమనించిన అన్నయ్య చిరంజీవి, నన్ను ఎక్స్‌పీరియన్ కమ్మన్నాడు. అయినా యాక్టింగ్ వైపు మొగ్గు చూపాను. నాలో దాగున్న దర్శకుడ్ని సంతృప్తిపర్చడానికే జానీ చిత్రం తీస్తున్నాను. అన్ని వర్గాలను ఆకట్టుకొనే నవరసాలు ఈ చిత్రంలో వుంటాయని పవన్ కళ్యాణ్ భరోసాయిచ్చాడు.

బెంగుళూరులో తేలిన సాక్షి శివానంద్

తెలుగులో చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జునవంటి అగ్రహీరోల సరసన నటించిన గ్లామరస్ క్వీన్ సాక్షి శివానంద్ సమయానికి మాటింగులకు రాక తల

తరువ 11వ పేజీలో

శృంగారమే సోపానం

గ్లామర్ సీక్రెట్ తెలుసుకొంటేనే గాని యువ హీరోయిన్లు నిలదొక్కుకోలేరంటూంది హీరోయిన్ అనూష. అలనాటి నటి కెఆర్.విజయ చెల్లెలు కూతురే అనూష. పెద్దమ్మలాగే వెండితెరపై వెలిగిపోవాలని తెలుగులో ప్రయత్నాలు చేసినా కలసిరాలేదు. తమిళ టివి సీరియల్స్‌లో నటిస్తూ మళయాళం పరిశ్రమ

అనూష

వైపు చూపులు విసిరింది. అమ్మాడు మంచి అందగత్తె కావడంతో మళయాళ చిత్రాలకు బాగా సరిపోయింది. దీంతో ఈ చిన్నది చెన్నైనుంచి కేరళకు మకాం మార్చింది. హుందాతనం పుట్టి పడే పాత్రల కోసమంటూ పదేళ్లు పట్టీలు కొట్టాను. ఇప్పుడు గ్లామర్ సీక్రెట్ తెలుసుకాబట్టి అరడజను చిత్రాలు చేతిలో వున్నట్లు సంతోషంగా చెప్పింది అనూష.

కిరణ్ రాథోడ్ ఊగిసలాట

నువ్వు లేక నేను లేను తోపాటు మరోరెండు చిత్రాల్లో నటించిన హీరోయిన్ కిరణ్‌రాథోడ్ ఏ చిత్రరంగంలో స్థిరపడాలనే విషయమై స్థిర నిర్ణయం తీసుకోలేక పోతున్నట్లు వాపోతూంది. తెలుగులో అవకాశాలొస్తున్నాయి. తమిళంలో జెమినిచిత్రం సూపర్ హిట్టయ్యింది. చాణక్య, విలియన్, బాబా చిత్రాల్లో మంచి గుర్తింపు వచ్చింది. మలయాళ చిత్ర అవకాశాలు వస్తున్నాయి. యాదీ తర్వాత బాలీవుడ్‌లో నందా చిత్రంలో అవకాశం వచ్చింది. దక్షణాదిలో అవకాశాలు పోగొట్టుకోలేక అటు వెళ్లలేదు. ఇది విచిత్రసీమ ఎక్కడ స్థిరపడాలో తెలియడంలేదు. ఎవరైనా మంచి సలహా ఇస్తే బాగుంటుందంటుంది.

హోలీలో వినోద హేల

హోలీ పండుగను అందరూ హాయిగా జరుపుకుంటారు. తారతమ్యం లేకుండా ఒకరిమీద ఒకరు రంగునీళ్లు చిమ్ముకుంటూ రకరకాల రంగులు ముఖాలకు పులుముకుంటూ పకపకా నవ్వుకుంటూ హోలీ పండుగ రోజు హ్యాపిగా గడుపుతుంటారు. అలాగే యువతీ యువకుల మధ్య అంకురించిన ప్రేమ పండినప్పుడు వారి జీవితాలకు ఆ ఫలించిన ప్రేమ హోలీ పండుగే అవుతుంది. వారి జీవితాలలో ఆనందం నిండుతుంది. వారి చిలిపిచూపులు, కలుపుగోలు మాటలు, ముద్దుముచ్చట్లు, హోలీ రంగు నీరులా రకరకాల రంగులు చల్లుకునే తీరులా, ఆటవిడుపుగా చెట్టాపట్టాలు వేసుకొని హోలీ పండుగకు పోటీపడి ఖుషీగా ప్రేమ పండుగ జరుపుకొంటారు. అందుకే ప్రేమకథతో కూడిన ఈ చిత్రానికి "హోలీ" అని పేరు పెట్టబడింది. "హోలీ" ఆనందంగా జరుగుతుంది"హోలీ" ఈ చిత్రాన్ని దర్శకుడు ఎన్.వి.ఎన్ వరప్రసాద్ పూర్తి వినోదాత్మకంగా రూపొందించాడు.

కథ వరప్రసాద్, కళ్యాణికృష్ణ కలిసి వ్రాశారు. సాఫ్టవేర్ ఇంజనీరుగా పని చేస్తున్న కిరణ్ (ఉదయ్ కిరణ్) తన ఆఫీసులో కొత్తగా చేరిన సంధ్య (రిచా) మీద మనసు పడతాడు. ఇద్దరూ మొదట్లో స్నేహితుల్లా తిరుగుతారు. హోలీ పండుగరోజున ధైర్యం చేసి కిరణ్ తన ప్రేమను సంధ్యకు చెప్తాడు. మన సంస్కృతీ సాంప్రదాయాలంటే సంధ్యకు గౌరవం. ప్రేమపట్ల ఆమెకు ఒక నిర్దిష్టమైన అభిప్రాయముంది. తొలిచూపులోనూ, తొలి పరిచయంలోనూ, కలిసి మెలిసి తిరగటంలోనూ ప్రేమ పుట్టడం అనే విషయంమీద ఆమెకు నమ్మకం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

లేదు. ప్రేమించుకొన్నామంటూ కలిసి మెలిసి కొన్నిరోజులు తిరిగి ఆ తర్వాత నచ్చక ప్రేమ సన్నగిల్లి వదిలేస్తే ఏమవుతుంది. అందువల్ల పెళ్లికి ముందు ప్రేమించటం మీద తనకు విశ్వాసం లేదంటుంది. పెళ్లయిన తర్వాత ప్రేమించటాన్ని తాను విశ్వసిస్తానంటుంది సంధ్య. ప్రేమలేని పెళ్లికి తాను ఒప్పుకోవడనని, అయిష్టంగా పెద్దలు నిర్ణయించిన పెళ్లిచేసుకొని నిత్యంతరంలేక దాంపత్యం సాగించటం తాను సహించనని కిరణ్ చెప్తాడు. సంధ్య ప్రేమ పొందలేక పోయానన్న నిరాశతో తిరుగుతున్న కిరణ్ ఒకరోజు ఒక ఫ్లవర్‌షోలో సంధ్యను రౌడీల బారినుంచి తప్పిస్తాడు. అతని సహాయానికి కృతజ్ఞతగా సంధ్య, కిరణ్‌ను ప్రేమిస్తుంది. ఈలోగా సంధ్య తల్లిదండ్రులు ఆమెకు ఒక పెళ్లి సంబంధం కుదురుస్తారు. ఇక్కడ కొంత సస్పెన్స్. ఆ తర్వాత ప్రేమికులిద్దరూ ఒకటికావటం, వారి జీవితాల్లో హోలీ పండుగ నిత్యమూ జరుగుతున్నంత ఆనందంలో మునిగితేలుతారు.

యువతీయువకులు స్నేహంగా తిరగటం, ప్రేమించుకోవటం, తమ ప్రేమను చెప్పుకొనే ధైర్యం చెయ్యలేక పోవటం, సాహసించి ప్రేమను వెల్లడించటం, మొదట్లో అమ్మాయి ప్రేమను అంగీకరించక పోవటం, ఆ తర్వాత తాపీగా ప్రేమను ఆమోదించటం, ఈలోగా అమ్మాయి తల్లిదండ్రులు ఆమె పెళ్లి నిశ్చయించటం, అది కాదని అమ్మాయి ప్రేమించిన వాడినే పెళ్లి చేసుకోవటం, ఇవంతా ఇదివరకే కొన్ని సినిమాల్లో వచ్చాయి. ఈ అంశాల్లో హాస్యపు జల్లులు కురిపించటంవల్ల పాతవాసన మరుగున పడిపోయి సరదాగా కనిపిస్తాయి.

తరువ 11వ పేజీలో

వారఫలాలు

తేది14.9.2002 నుండి 20.9.2002వరకు వృషభంలో రాహువు, మిథునంలో శని, కర్కాటకంలో గురువు, సింహంలో బుధుడు, సూర్యుడు, 17తేది నుండి కన్యలో సూర్యుడు,కన్యలో బుధ, తులలో శుక్రుడు, వృశ్చికంలో కేతువు, వృశ్చిక, ధనుర్మకరాలలో చంద్రుడు.



మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

సన్నిహితుల వల్ల, బంధువుల వల్ల పనులు చెడి బాధపడతారు. కాని ధైర్యంగా సమస్యలను ఎదుర్కొంటారు. ఉద్యోగులు అధికారవర్గాన్ని గమనించుకొని నడుచుకొనండి. చాడీలు చెప్పేవారి వల్ల చిక్కుల్లో పడతారు. కుటుంబ అదనపు ఖర్చులు. ప్రయాణాలు తప్పవు. కుటుంబ సౌఖ్యం, ఆదాయం సామాన్యంగా ఉండటం, వ్యాపార రంగంలో వివాదాలు వస్తాయి. విద్యలకు విద్య, ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. శుభవార్తలు వింటారు.



వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి,మృగశీర్ష 1,2పాదాలు)

వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం పెరిగి, స్థిమితపడతారు. వ్యవసాయ పెట్టుబడి రంగాలు ఆశావహంగా వుంటాయి. కుటుంబ ముఖ్యులకు ఆరోగ్యం లోపిస్తుంది. అధికారుల వల్ల సహాయ సహకారాలు బాగుంటాయి. అనుకున్న పనులు ముందుకు సాగుతాయి. శుభకార్య ప్రయత్నాలు అనుకూలించే సూచనలున్నాయి. దూర ప్రయాణాలుంటాయి. కండర, నరాల సంబంధిత రుగ్మతలుంటాయి. రాజకీయ ప్రాబల్యం, విద్యాప్రగతి బాగుంటుంది.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3పాదాలు)

ఆరోగ్యం దెబ్బతినడం, అనుకున్న పనులు జరుపుకొనలేక పోవడం, అల్పులతో తగాదాలు రావచ్చు. అయితే ఆదాయం బాగుండి, ఆర్థికావకాశాల పరిధి పెరుగుతుంది. సన్నిహితుల సహకారం, ఉద్యోగావకాశాలు పొందడం ఉంటుంది. అధికారవర్గం వల్ల మేలు పొందడం, స్థిరాస్తుల సమస్యల పరిష్కారం, కీర్తి వ్యాజ్యాల అనుకూలత, కుటుంబ సౌఖ్యం, దైవకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. రాజకీయ ప్రాబల్యం బాగుంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థిక పరిస్థితి బాగుండి స్థిమిత పడతారు. కొందరితో పనులు చేయించుకొనడానికి కటువుగా ప్రవర్తిస్తారు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. ఆరోగ్యం కొద్ది లోపించినా మళ్లీ సర్దుకుంటుంది. సోదరులతో, బంధువులతో ప్రవర్తన సవ్యంగా వుండి సహాయపడతారు. శుభకార్యాల వంటి ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారవృద్ధి అవకాశాలు, స్థిరాస్తులపై అవకాశ, ఆదాయాలు బాగుంటాయి. కుటుంబంలో ఒకరిద్దరికి ఆరోగ్యం సరిగా ఉండదు.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

తొందరపాటు, పట్టుదల ఎక్కువగా వుండి ఇబ్బందులు పడతారు. కండరాలు, నరాలకు సంబంధించిన బాధలుంటాయి. ఆర్థిక, ఉద్యోగసంబంధ పనులు ముందుకు సాగుతాయి. కుటుంబసౌఖ్యం, బంధు మిత్రుల రాకపోకలు బాగుంటాయి. ఆర్థిక స్థితి, ఆదాయం బాగున్నా ఖర్చులు పెరుగుతాయి. అధికారవర్గం తోడ్పాటు, సహాయం బాగుంటాయి. న్యాయపరమైన వివాదాలు రాజీకి వస్తాయి. విద్యావృద్ధి బాగుంటుంది.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త1,2పాదాలు)

తండ్రివర్గ బంధువులకు అనారోగ్యం కలుగవచ్చును. అధికారులతో జాగ్రత్తగా మెలగండి. కుటుంబసౌఖ్యం, అనుకున్నపనులు జాగ్రత్తగాముందుకు సాగేలా చేస్తారు. ఆదాయం బాగుంటుంది. కాని అనుకోని ఖర్చులుకూడా ఉంటాయి. కొత్త వ్యవహారాలు ఏర్పడవచ్చును. బంధువులను కలుసుకొంటారు. రాజకీయ వర్గాలకు కొంత నిరాశ వుండినా పలుకుబడి బాగుంటుంది. ఆశించే రుణాలలో కాస్త ఆలస్యం కావచ్చును. విద్యాప్రగతి బాగుంటుంది. వారాంతంలోఉదర రుగ్మతలుండవచ్చును.

పంచాంగం

సెప్టెంబర్ తిథులు

17తేది నుండి శూన్యమాసారంభం.
20తేది అనంత పద్మనాభ వ్రతం.

భాద్రపద శుద్ధ

తేది 14	శని	అష్టమి	సా 3.45గం.లకు
తేది 15	ఆది	నవమి	ప 2.40గం.లకు
తేది 16	సోమ	దశమి	ప 1.55గం.లకు
తేది 17	మంగళ	ఏకాదశి	ప 1.40గం.లకు
తేది 18	బుధ	ద్వాదశి	ప 2.00గం.లకు
తేది 19	గురు	త్రయోదశి	ప2.35గం.లకు
తేది 20	శుక్ర	చతుర్దశి	ప4.00గం.లకు

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఏ.



తుల

(చిత్త3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

అనుకున్న పనులు ఆటంకాలతో నెరవేరుతాయి. వాణిజ్య వర్గాలకు ఆర్థికబాధలు కొద్దిగా ఉంటాయి. వ్యాపారంలో పోటీవల్ల అవకాశాలు చేజారిపోవచ్చును. కుటుంబంలో కొద్దిగా విభేదాలు చోటు చేసుకొంటాయి. ఉద్యోగులు, అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. ప్రముఖుల పరిచయ ముంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చును. ప్రయాణాలు తప్పవు. విద్యాప్రగతి బాగుంటుంది. వ్యవసాయ పారిశ్రామిక రుణాలు లభిస్తాయి. కుటుంబంలో సభ్యులకు ఉద్యోగావకాశాలకు అవకాశం ఉన్నది.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

పలుకుబడి, కార్యదక్షత బాగుంటుంది. పుత్తివ్యాపారాలలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ ముఖ్యులకు అనారోగ్యబాధ ఉంటుంది. స్త్రీ సంబంధంగా కొద్ది తగాదాలు రావచ్చును. శుభకార్య యత్నాలు వాయిదా పడతాయి. విద్యాప్రగతి బాగుంటుంది. అయితే మానసిక అస్థిమితం, అనుమానం ఎక్కువగా వుంటుంది. ఉదరకోశ రుగ్మతలుంటాయి. తొందరపడి డబ్బు పెట్టుబడులు, అప్పులివ్వడం చేయవద్దు. మంచి ఆలోచనలు, ప్రముఖులతో పరిచయాలు జరుగుతాయి.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఏపని నిర్ణయం చేసుకొనలేని మనస్సు పరిస్థితి ఉంటుంది. వృత్తి వ్యాపార వ్యవసాయ రంగాలలో ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. శుభకార్య ప్రయత్నాలు పనులు చేస్తారు. విద్యార్థులు బాగా కష్టపడాలి. ఉద్యోగులకు బాగుండి, అధికారుల సహాయం పొందుతారు. రాజకీయ వర్గాలకు ప్రాబల్యం బాగుంటుంది. ముఖ్యమైన పనులకు ఆటంకాలు ఎదురు కావచ్చును. వ్యాపార పెట్టుబడి అవకాశాలు, పెండింగ్ కోర్టు పనులు ముందుకుసాగటం ఉంటుంది.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

ఆర్థిక సమస్యలు సర్దుబాటు కాగలవు. ఆదాయం పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో, అనవసర కుటుంబ ఖర్చులు, వస్తునష్టం ఉంటుంది. రాజకీయ వర్గాలవారికి ఆటంకాలు సమస్యలుంటాయి. ఉద్యోగులకు అధికార హోదాలతో పేచీలు రావచ్చు. స్థిరాస్తుల సమస్యలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పరిగా ఉండదు. పబ్లిక్‌తో వివాదాలు కలుగవచ్చు. చిన్న ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలుంటాయి. విద్యార్థులకు అభివృద్ధి బాగుంటుంది.



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

కుటుంబంలో చిన్నచిన్న వివాదాలు, పట్టుదల లుంటాయి. అనుకున్న పనులు నిదానంగా సాగుతాయి. అయితే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటారు. బంధువుల అనారోగ్య వార్తలు, కోర్టు వ్యవహారాలు కష్టతరం కావడం జరుగుతుంది. వ్యాపారావకాశాలు సన్నగిల్లుతాయి. రాబడి ఖర్చులు సమానంగా ఉంటాయి. వారం ప్రారంభంలో ప్రయాణాలుంటాయి. బిడ్డల అనారోగ్యం, బిడ్డలతో కొద్ది సమస్యలుంటాయి.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

వృత్తి వ్యాపార ఉద్యోగులకు ఆదాయం బాగానే ఉంటుంది. కాని కుటుంబ ఖర్చులమీద అదుపుండదు. కొద్దిపాటి రుణాలు కూడా చేయవలసి వస్తుంది. చిన్నచిన్నగాయాలు, వాహన రిపేర్లు, అధికారుల, బంధువుల సహకారం లేకపోవడం జరుగుతుంది. కుటుంబ సభ్యులకు ఆరోగ్యలోపం, కోర్టు వ్యవహారాలలో అనుకూలత, దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొనే అవకాశాలు లభిస్తాయి. విద్యాప్రగతిబాగుంటుంది. పనులు నెమ్మదిగా జరుగుతాయి. ఇతరుల ఇబ్బందులకు పరిష్కార మార్గాలు చూపుతారు. అనుకోని ప్రయాణాలు, బిడ్డలవల్ల ఖర్చులు పెరుగుతాయి.

జనవాణి

3వ పేజీ కొరవ

ఎన్నుకొంటారు. ప్రధానిగా ఎన్నికయ్యే వారు సైతం పార్లమెంటులోని రాజ్యసభ, లోక్ సభల్లో ఏ రెండింటిలోనైనా సభ్యత్వం కల్గివుంటే సరిపోతుంది. లేకుంటే ఆరునెలల్లో ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. ఎప్పుడో పాతికేళ్లక్రితం స్వర్గీయ రాజీవ్ గాంధీని పెళ్లి చేసుకొని ఇందిరమ్మకోడలిగా ఆమె అభిమానాన్నిపొంది, కాంగ్రెస్ అధ్యక్షురాలై, ఎమ్మార్గా ప్రజలచేత చాలా రోజుల క్రితమే ఎన్నుకోబడిన సోనియా గాంధీని ఇంకా విదేశస్తురాలనడానికి అవిసీతి లంకిణి జయలలితకు అర్హత ఎక్కడిది? దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం నెహ్రూ కుటుంబం. రాజీవ్ రాజకీయాల్లోకి రావడం వల్లే ప్రాణాలు కోల్పోయారు. అయినా సోనియా బాధలన్నీ దిగమింగి దేశం కోసం దేశ సమస్యల కోసం శక్తి వంచన లేకుండా ప్రతిపక్ష నాయకురాలిగా పోరాడుతున్నారు. భారత దేశం కోసం తమ సర్వస్వం ధారపోసిన మదర్ థెరిస్సా, కాటన్ దొర, కాంగ్రెస్ స్థాపకు రాలు అనిబిసెంట్‌లను విదేశస్తులని అనగలమా? జయలలిత, సోనియా గాంధీపై తక్కువాగుడు ఆపకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ వూరుకోరు.

కొడపలూరు వి. వెంకటయ్య
గంగవరం జి. రామకృష్ణప్రసాద్

ఆప్కోలో సేల్స్‌మెన్స్ వెతలు

ఎప్పటికప్పుడు సరికొత్త డిజైన్లు గల వస్త్రాలతో తనకంటూ ఒకప్రత్యేక స్థానం సంపాదించుకొన్నవి ఆప్కో చేనేతలు మాత్రమే. అటువంటి సంస్థలో పనిచేస్తున్న సేల్స్‌మెన్స్ పరిస్థితి చాలా దయనీయంగా వుంది. వీరికి గత ఆరు సంవత్సరాలుగా న్యాయంగా రావాల్సిన కరవు భత్యాలు, బోనస్‌లు, మెడికల్ అలవెన్సులు, పేరివిజ... కమిషన్లు చెల్లించలేదు. సంస్థలో ఇప్పటికే స్వచ్ఛంద పదవీ విరమణ పేరుతో వెయ్యిమందిని ఇంటికి పంపితే వీరిలో 800మంది సేల్స్‌మెన్లే. ఉదయం 9గంటలనుండి రాత్రి 9గంటల వరకు షోరూమ్ కౌంటర్లలో నిలబడి కృత్రిమనవ్వు, మర్యాదను పెట్టుబడిగా పెట్టి వ్యాపారం చేస్తున్న సేల్స్ మెన్స్‌కు వారికి రావల్సిన బాకీలు చెల్లిస్తే స్వచ్ఛమైన నవ్వు, మర్యాదతో ఐపుడున్న అమ్మకాలకంటే రెట్టింపు చేసి చూపెట్టగల సమర్థులు. ఆప్కో సేల్స్ మెన్స్‌పై ప్రభుత్వ పెద్దలు దయచూపాలి.

గూడూరు వి. మధుసూధన్

మార్గంలేని మండల కేంద్రం

గతంలో కోవూరు తాలూకా పరిధిలోని ఉప్పలపాడు, రామలింగాపురం, పెదపుత్తేడు, గొట్లపాళెం, వడ్డిపాళెం, కొత్తవంగల్లు గ్రామాలను మండలవ్యవస్థ ఏర్పడ్డాక దగదర్తి మండలంలో చేర్చారు. ఈ గ్రామస్తులు దగదర్తికి వెళ్లను నానా తిప్పలు పడాలి. బస్సు సౌకర్యంలేదు. ప్రజల సౌకర్యార్థమే మండల వ్యవస్థ అయితే ఈ గ్రామాలను కొడవలూరు మండలంలో చేర్చడం బాగుంటుంది. ఈ విషయంలో మాజీమంత్రి, ఈ నియోజకవర్గ శాసన సభ్యుడు ఆదాల ప్రభాకరరెడ్డి స్పందిస్తే బాగుంటుంది.

చెన్నై ఎన్. రామ్మోహనరెడ్డి

కమ్యూనిస్టు పాలనలో లోపాలు

పశ్చిమబెంగాల్‌లో ఇరవైఐదు ఏళ్లకు పైబడి మార్క్సిస్టులు అధికారంలో వున్నారు. ఎన్నికల సమయంలో వారు అనుసరించే రౌడీ పద్ధతుల వల్లే ఇన్నాళ్లు అధికారంలో వున్నారని రాజకీయ పరిశీలకులు చెబుతుంటారు. అక్కడ మార్క్సిస్టులు ప్రజారంజకమైన పాలన అందిస్తున్నట్లు, ఇక్కడి కమ్యూనిస్టులు కుళ్లు చెబుతుంటారు. కాని కలకత్తాలోని బిసిరాయ్ చిన్న పిల్లల ఆస్పత్రిలో పిల్లలకు చికిత్స చేసే విభాగంలో ఆక్సిజన్ లీకపోవడం వల్ల ఎంతో మంది చంటిబిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన అక్కడి ప్రభుత్వ ఆస్పత్రుల దుస్థితిని దేశానికి వెల్లడి చేసింది. ప్రభుత్వ ఆస్పత్రులు నూటికి 99శాతం దిగేడుస్తుంటాయి. చిన్న పిల్లల ఆస్పత్రుల్లోనైనా కనీస వసతులుండేట్లు కేంద్ర ప్రభుత్వం ఓ ఆరోగ్య విధానాన్ని రూపొందించాలి.

నెల్లూరు గునుపాటి వేణుగోపాల్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

ఊరేగింపుగా 'కాంగ్రెస్ రాజకీయ బాధితుల ప్రేగులు మెడలో వేసుకుంటాం" రాజాజీ ప్రభుత్వం నశించాలి' అని నినాదాలిచ్చుకొంటూ రెండువందల మంది వచ్చారట. డిఎస్పీ రంగంలోకి దూకి హరిజనులకు నాయకత్వం వహించిన నాదాస్ (ఎమ్మా), ఎమ్మెల్యే శంకరయ్య, పాలెవు శేషయ్య, అన్నె శ్రీరాములు, షేక్ మహబూబ్‌లను అరెస్టుచేసి రిమాండ్‌లో వుంచారు.

మునిసిపల్ ఎన్నికల్లో మూడు పక్షాలు

మునిసిపల్ నామినేషన్లు 5,6,8 తేదులలో జరిగినవి. 28 వార్డులకు 28 జనరల్ స్థానాలు నాలుగురిజర్వుడు సీట్లు, కుల్లు 32స్థానాలకు 139 నామినేషన్లు వేయబడినవి.

పోటీలో మూడు పక్షాలు మాత్రం పోటి చేస్తున్నవి. కమ్యూనిస్టులు (సిటి జెన్స్ కాయింటు ఫ్రంటు), ఏసిరెడ్డిపక్షం, రేబాలరెడ్డి వర్గం మూడుపక్షాలుగా వ్యవహరిస్తున్నారు. స్వతంత్రులనేవాళ్లు గూడా కొందరున్నారు. స్థూలంగా మనం ఈ మూడుపక్షాల ఆశయాలు గమనించవచ్చును.

ఏసిరెడ్డి పక్షం కాంగ్రెసుకు సంబంధించినదని, సిజెఎఫ్ కమ్యూనిస్టులకు సంబంధించినదని, రేబాలరెడ్డి పక్షం మొన్న శాసనసభకు పోటిచేసిన పొన్నలూరు వీరరాఘవరెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డి గార్లకు సంబంధించినదని మనం అనుకోవలసి వుంటుంది. సిజెఎఫ్‌లో వున్న వారు గూడా కేవలం కమ్యూనిస్టులనిగాని, వారి సానుభూతిపరులని గాని అనుకోవడానికి వీలులేదు. పదవీవ్యామోహంలో దూరిన వారు గూడా చాలా మందివున్నారు. అయితే కమ్యూనిస్టుల కార్యక్రమానికి వీరు చేతులెత్తవలసిన వారుగానే వుంటారు.

నెల్లూరు ముచ్చట్లు పాట కచ్చేరి

నెల్లూరు రోటరీ క్లబ్బు సహాయార్థం ఇంపీరియల్ బ్యాంకి ఏజెంటు కుమార్తె సుబ్బలక్ష్మి పాట కచ్చేరి జరిగింది. 10తేది టౌన్ హాల్‌లో ఆరుపాటలుపాడి సినిమాసంగీతం కూడా వినిపించింది శ్రావ్యంగా. కార్యదర్శి అన్నారిగారు క్లబ్బు తరపున ధన్యవాదాలర్పిస్తూ, ఈ పాట కచ్చేరివల్ల 1500రూపాయలు వచ్చిందని ప్రకటించారు.

-విమర్శకుడు

నెల్లూరుసంగతులు

4పేజీ కొరవ

లోని వెంకటనారాయణ ఇంట్లో ఐదు వెండి కంచాలు, ఐదు వెండి గ్లాసులు, బాలాజీనగర్‌లోని అన్నపూర్ణ అపార్టుమెంటులో నివాసముంటున్న కొత్త సోమశేఖర్ ఇంట్లో 140 గ్రాముల బంగారు ఆభరణాలు, 1.9కిలోల వెండి వస్తువులు చాకచక్యంగా దొంగిలించారు. ఈ గజదొంగలిద్దరినీ పోలీసులు, కోర్టుకు హాజరుపర్చారు. వీరిని పట్టుకోవడంలో కృషి చేసిన పట్టణ డిఎస్పీ రాజగోపాల్, సిసిఎస్ సిఐ భగీరథబాబు ఆయన సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

వార్డన్ ఉద్యోగాలకు లంచం లక్షరూపాయలే!

జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో ఖాళీగా వున్న 23వార్డన్ల వుద్యోగాల భర్తీకి భలే గిరాకీ ఏర్పడింది. ఈ పోస్టులిప్పిస్తామని పలువురు దళారులు బయలుదేరి ఒక్కో పోస్టుకు లక్ష రూపాయల లెక్కన లంచాలు వసూలు చేస్తున్నారు. రిజర్వేషన్ కేటగిరిలో సీనియర్ ఉపాధ్యాయులు కూడా ఈ పోస్టులకు అర్హులు కావడంతో పైరవీకారుల ప్రవేశం జరిగింది. వార్డన్ ఉద్యోగమంటే జీతం ప్రతి నెలా బోనస్ క్రింద లెక్క కావడం, పిల్లల కడుపుకొట్టి బియ్యం, నిత్యావసర వస్తువులు అమ్ముకొని సంవత్సరంలో లక్షాధికారులై పోవచ్చన్న ఆశతో, లంచం లక్షంటే లెక్క చేసేవారు లేరు. హైదరాబాద్‌లోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలోని అధికారులకు ముడుపులు చెల్లించి పోస్టింగులు ఇప్పిస్తామని ఈ కార్యాలయంలోని పలువురు ఉద్యోగులు సైతం బ్రోకర్లయ్యారు. ఈ వుద్యోగాల వ్యవహారంలో జిల్లా మంత్రి, ఎమ్మెల్యేల పేర్లు కూడా సిఫార్సులకు తోడయ్యాయి. ఈ పోస్టుకు అడ్వాన్స్‌గా పాతిక వేలు లంచమిచ్చిన ఒక అయ్యవారు చివరిలో మనసు మార్చుకొని అడ్వాన్స్ ఇవ్వమనగా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సిబ్బంది నిరాకరించగా, పోలీసు కేసుకు సిద్ధపడడంతో తిరిగి అడ్వాన్స్ ఇచ్చేశారు. వార్డన్ ఉద్యోగాల పేరిట జరుగుతున్న లంచాల బేరాన్ని జిల్లా కలక్టర్ పరిశీలించి, అరికట్టాల్సి వుంది.

గోపాలయ్య చేస్తున్న మంచిపని

నెల్లూరు మద్రాసు బస్టాండు వద్ద మురళీ కృష్ణ హోటల్‌ను స్థాపించి అంచెలంచెలుగా ఎదిగిన గ్రోసు గోపాలయ్య కంటె డబ్బున్నవాళ్లు జిల్లాలో చాలా మంది వుండవచ్చు. కాని వీరిలో ఎవ్వరికీ రాని మంచి ఆలోచన గోపాలయ్యకు వచ్చింది. దుర్భర దారిద్ర్య జీవితాన్ని అనుభవిస్తూ జీవిత చరమాంకంలో వున్న వృద్ధుల ఆలనా, పాలనా చూసేందుకు నెల్లూరు మైపాడు రోడ్డులోని మధురానగర్‌లో ఒక వృద్ధుల ఆశ్రమాన్ని ఆయన త్వరలో తెరవబోతున్నాడు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా దీన్ని ప్రారంభించాలని ప్రయత్నం చేస్తున్నారాయన. ఈ వృద్ధాశ్రమంలో 25పడకలున్నాయి. వంటశాల, భోజనశాల, ప్రార్థనలు చేసుకొనేందుకు ప్రత్యేక ప్రార్థనా మందిరం కట్టించారు. ఏ ఆధారం లేని వృద్ధుల దరఖాస్తులను స్వయంగా వారి గ్రామాలకు వెళ్లి పరిశీలించి ఇందులో చేర్చుకొని పది పైసలు తీసుకోకుండా, కడవరకు ఏ లోటు లేకుండా చూస్తానంటున్నాడు గోపాలయ్య. 150అంకణాల్లో పక్కా భవనంలో నిర్మించిన ఈ ఆశ్రమాన్ని గోపాలయ్య స్వంతంగా అన్నీ ఖర్చులు భరించి పూర్తి చేశారు. గాయకుడు, నెల్లూరీయుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కూడా తన వంతు చేయూతనందించారు. ఈ ఆశ్రమాన్ని 9తేది మునిసిపల్ ఛైర్మన్ అనురాధ సందర్శించి ఆశ్రమానికి వెళ్లేందుకు అప్రోచ్‌రోడ్డు వేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.



నెల్లూరు మురళీకృష్ణ యజమాని గోపాలయ్య తాను మైపాడురోడ్డులో ఏర్పాటు చేసిన వృద్ధుల ఆశ్రమాన్ని మునిసిపల్ ఛేర్మన్ అనురాధకు చూపిస్తున్న దృశ్యం.

యాచేంద్రకు పురస్కారం

వెంకటగిరి మాజీ సంస్థానాధీశ కుటుంబీకుడు, రాజకీయాల కంటె సాహిత్య, సంగీత రంగాలపై మక్కువ ఎక్కువ చూపే సాయికృష్ణయాచేంద్రకు, హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఈ యేడాది ప్రతిభా పురస్కారం ప్రకటించింది. అవధాన రంగంలో యాచేంద్ర చేసిన కృషికి గాను యూనివర్శిటీ త్వరలో ఏర్పాటు చేసే పురస్కార సభలో ఆయనకు 10,116 రూపాయల నగదు, శాలువా, పురస్కార పత్రంతో సన్మానిస్తారు. అవధానంలో ప్రత్యేక ప్రక్రియ సంగీత గేయధార సృష్టికర్తగా పేరుగాంచి పందకుపైగా కచ్చేరీలు చేసి రికార్డు సృష్టించిన యాచేంద్రకు ఈ పురస్కారం ఆయన ప్రతిభకు పట్టమే.

క్రీడల చిహ్నం విడుదల చేసిన రత్నం విద్యార్థి

రాష్ట్ర రాజధానిలో డిసెంబరులో జరగబోతున్న జాతీయ క్రీడలను పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ప్రచారం కొరకు ఈ క్రీడల లోగో 'వీర'ను ప్రతిభావంతుడైన విద్యార్థి చేత ఆవిష్కరింపచేస్తున్నారు. ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో 9తేది జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ లోగోను నెల్లూరు రత్నం కోచింగ్ సెంటర్‌లో ఈ యేడాది ఇంటర్మీడియేట్ చదివి, బైపిసి గ్రూప్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమునిగా నిలచిన ఎమ్వీ ఆర్ రాకేష్ చేత విడుదల చేయించి, జిల్లా కలక్టర్ అనంతరాము దీన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ జాతీయ క్రీడల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని జాతీయ స్థాయిలో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలని కోరారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి కె.వెంకటేశ్వర్లు పలు క్రీడా సంఘాల కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్పీడ్ పోస్టు ద్వారా కనకదుర్గ ప్రసాదాలు

దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడలోని కనక దుర్గమ్మకు నవరాత్రుల్లో పూజ చేసిన కుంకుమ, ఫోటో, లడ్డు, ప్రసాదాలను భక్తులకు స్పీడ్ పోస్టు ద్వారా బట్వాడా చేసే బాధ్యత తపాలా శాఖ స్వీకరించినట్లు పోస్టల్ ఎస్పీ ఎవిఎస్. కృష్ణారావు చెప్పారు. ఒక ప్రసాదపు ప్యాకెట్ ఖరీదు 50 రూపాయలని, భక్తులు తమ ఆర్డర్లను తమ ప్రాంత పోస్ట్‌మెన్ లేదా పోస్టాఫీసులో బుక్ చేసుకొని రసీదు పొందవచ్చంటున్నారు. కనకదుర్గమ్మ భక్తులకు ఇదో మంచి అవకాశం.

ఐటిఐ దరఖాస్తులు

నెల్లూరులోని ప్రభుత్వ ఐటిఐలలో భర్తీ కాకుండా మిగిలిపోయివున్న సీట్ల భర్తీకి మళ్లీ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దరఖాస్తులు దాఖలు చేసుకొనేందుకు చివరి గడువు సెప్టెంబరు 30తేది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్, మెరిట్, రిజర్వేషన్ ప్రకారం అక్టోబర్ 3తేది నుంచి 7తేది వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఇంటర్వ్యూలకు ప్రత్యేకంగా కార్డులు పంపరట. గతంలో సీట్లొచ్చి చేరనివారు, మళ్లీ దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూలకు హాజరు కావాలంటున్నారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (ఐటిఐ) కన్వీనర్ జి.శివకుమార్.

ఆర్టీసి కార్మిక సంఘం నిరసన

ఆర్టీసి ప్రైవేటీకరణను నిరసిస్తూ ఎపిఎస్ఆర్టిసి కార్మిక సంఘ్ 8తేది పట్టణంలో ప్రదర్శన, బస్టాండ్ వద్ద ధర్నాను నిర్వహించింది. ధర్నాలో బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.వి.సాంబశివరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాగా పనిచేసే ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేస్తున్నాయి. విచ్చలవిడి ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. ఇప్పటికే పెచ్చుపెరిగిపోయిన నిరుద్యోగాన్ని ఈ ప్రైవేటీకరణ మరింత పెరిగేటట్లు చేస్తుందన్నారు. బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిహెచ్. వరదయ్య, బిఎంఎస్ నాయకులు ఖాదర్‌బాషా, మోహన్‌రావు, చంద్రశేఖర్, హరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెండవ లేబర్ కమిషన్ నివేదిక ఘోరం

వీరేంద్ర వర్మ నాయకత్వాన తయారు కాబడ్డ రెండవ లేబర్ కమిషన్ నివేదిక ఉద్యోగులను, కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా రూపొందించినట్లు ఎఐటియుసి నాయకుడు వి.రామారావు ఆరోపించారు. క్రిడ్ యూనియన్‌ల



నెహ్రూయాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత దిష్టిబొమ్మను జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అరుణమ్మ నేతృత్వంలో దగ్ధం చేస్తున్న హర్షి కార్యకర్తలు.

నిర్మాణాన్ని నిరోధించడం, వేతన నిర్ణయాల బోర్డును రద్దు పర్చడం, ఓవర్ టైమ్ వేతనాన్ని రద్దు చేయడం, కనీస సెలవులను కుదించడం వంటి సిఫార్సులు కార్మికులు, ఉద్యోగుల గొంతుకు ఉరితాడు వంటివన్నారు. యాజమాన్యాల నివేదికగా తయారైన దీన్ని కేంద్ర కార్మిక శాఖా మంత్రి రద్దు చేయాలని రామరాజు కోరారు.

నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ

జిల్లా అంధత్వ నివారణ సంఘం నేతృత్వంలో 8తేది గాంధీ బొమ్మ వద్ద నేత్రదాన పక్షోత్సవ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.కృష్ణారావు ప్రారంభించారు. టౌన్‌లోని ముఖ్యకూడళ్లగుండా ఈ ర్యాలీ కొనసాగింది. అంధత్వ నివారణ సంఘంలోని డాక్టర్లు జి.వి. ప్రసాద్, బి.కృష్ణమూర్తి, పట్టణంలోని ఆరోగ్య కేంద్రాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

డాక్ అదాలత్

పోస్టల్ శాఖ మీద వచ్చే ఫిర్యాదులు పరిష్కారం కోసం 25తేది డాక్ అదాలత్‌ను పెద్ద పోస్టాఫీసులో ఏర్పాటు చేస్తున్నారు. ఫిర్యాదులు, సలహాలను ప్రజలు ఈ నెల 15తేది లోపల డి.నరసింహారావు, ఫిర్యాదుల ఇన్స్‌పెక్టర్, పెద్ద పోస్టాఫీసు, నెల్లూరు-1 చిరునామాకు పంపాలని పోస్టల్ ఎస్పీ ఎవిఎస్. కృష్ణారావు కోరుతున్నారు.

సతాయింపు

4వ పేజీ కొరవ

మంది బంగారంగళ్ల వారి వద్ద 32లక్షల రూపాయల విలువ చేసే బంగారాన్ని వస్తువులు చేస్తామని తీసుకొని మోసం చేశారు. వీరిద్దరినీ బంగారంగళ్ల వారు నిర్భందిస్తే ఈ విషయం తెలుసుకొన్న క్రైం పోలీసులు రంగ ప్రవేశం చేసి, మోసం చేసిన వారిని వదిలేసి వీరి వద్ద బంగారం కొన్న 14మంది వ్యాపారస్తులను లంచం ఇవ్వకుంటే కేసులు పెడతామని వేధిస్తున్నట్లు తెలిసింది. పట్టణంలో నిజంగాదొంగ బంగారు కొనేవెరన్నది క్రైం పోలీసులకు తెలుసు. కాని రికవరీ టార్గెట్ కోసం కొత్త బంగారంగళ్ల వెంపర్లాట ఎక్కువయ్యింది. దొంగతనాలు జరిగి ఏళ్లు గడుస్తున్నా సవర రికవరీ చేసి ఇచ్చిన పాపాన పోవడం లేదు. రాజకీయ పలుకుబడి, సిఫార్సులు చేసిన వారికి ఇస్తూ నిజమైన బాధితులకు అన్యాయం చేస్తున్నారు. బంగారు వ్యాపారస్తులపై క్రైం పోలీసుల దాదాగిరిని ఎస్పీ ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించాల్సి వుంది.

బేజార్

4వ పేజీ కొరవ

ఉద్యమ స్ఫూర్తితో ప్రారంభించిన రైతుబజార్లు మూతబడిపోయినా వాటిని పునరుద్ధరించే ఆలోచన ప్రభుత్వాధికారులకు లేకపోవడంతో లక్షలు వెచ్చించి నిర్మించిన నిర్మాణాలు బూడిదలో పోసిన పన్నీరయ్యాయి. ఇప్పటికైనా వీటి పునరుద్ధరణకు అధికారులు నిర్మాణాత్మక చర్యలకు నడుంకట్టాల్సి వుంది.

సినిమా

9వ పేజీ కొరవ

బిరుసుతనంతో చేజేతులా అవకాశాలను పోగొట్టుకొంది. కన్నడంలో హీరో యోగేశ్వర్ తీసిన సినిమాకు తనకు బదులుగా తన చెల్లెల్ని షూటింగ్‌కు పంపిన సాక్షి, అక్కడా వార్తల్లో వ్యక్తయినా ఈ సంఘటనే ఆమెకు మరెన్నో సినిమాలు తెచ్చిపెట్టింది. ఉపేంద్ర హీరోగా రాజేంద్రబాబు దర్శకత్వంలో తీస్తున్ననానానే, కోదండరామ చిత్రంలో రవిచంద్రన్‌తో సహా పలువురు అగ్రహీరోలతో నటిస్తుంది. అయితే సక్సస్ తలకెక్కితే 'సాక్షి' మనిషికాదని గొంతెమ్మ కోర్కెలతో నిర్మాతల జేబులు గుల్లచేస్తుందని ఈమెతో గతంలో సినిమాలు తీసిన నిర్మాతలు స్వానుభవంతో చెబుతున్నారు. కన్నడంలో అయినా 'సాక్షి' మారుతుందా?

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

ఉదయ కిరణ్ చక్కగా నటించాడు. బాగానవ్వించాడు. ప్రేమవిలువను గొప్పగా వెల్లడించాడు. రిచా ప్రేమలోని భిన్నమైన విధానాన్ని సున్నితంగా వ్యక్తపరచింది. చలాకీగా నటించింది. కిరణ్ తల్లిదండ్రులుగా చంద్రమోహన్, కవిత, సంధ్య తల్లిదండ్రులుగా చలపతిరావు, సుధలు గంభీరంగా కనిపించారు. శరత్, సమీర్‌రెడ్డి కెమరా ప్రకృతి దృశ్యాలను అందంగా చూపింది. పట్నాయక్ సంగీతంలో పాటలు తియ్యగా కుదిరాయి. ప్రేక్షకుల్ని చిత్రం ఆకట్టుకొంటుంది.

జనంనేస్తం

వెంకటరమణ విలాస్ మిద్దెపై,
పొగతోట, నెల్లూరు. ఫోన్: 327354

చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.800లు
చెక్కు ద్వారా చందా చెల్లించు
వారు అదనంగా బ్యాంకి కమీషన్
రూ.40లు కలిపి పంపండి.

Registered : RN 1156 / 57

No. Plg. / RNP / 52 / 8 / 2000

క్లీన్‌బౌల్డ్

కవ పేజీ కొరవ

పోగా, ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ నాయకుడు వాగ్దానాలు చేయడానికి మాత్రం ఉపయోగపడుతూంది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్టీసి బస్టాండ్, రైల్వేస్టేషన్, ఆస్పత్రులు, కూరగాయల మార్కెట్లు తూర్పు గూడూరులోనే వున్నాయి. తూర్పు గూడూరుకన్నా ఎక్కువమంది ప్రజలు పడమటి గూడూరులో వున్నారు. దీనివల్ల రైలుకట్టను దాటి ప్రజలు రావాల్సి వస్తూంది. ఫ్లైఓవర్ నిర్మాణానికి ఎన్నుకొన్నస్థలం, డిజైన్ల విషయంలో ఆర్‌అండ్‌బి, రైల్వే శాఖల మధ్య సయోధ్య కొరవడింది. ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్‌రావు ఐసిఎస్ రోడ్డునుంచి పడమటి గూడూరులోని సిరామిక్ ఇన్‌స్టిట్యూట్ వరకు బ్రిడ్జి నిర్మించడానికి డిజైన్లు తయారు చేయించాడు. అయితే టూటౌన్‌లోని కొందరు వ్యక్తులు తమ ఆస్తులు దెబ్బతింటాయని తమకున్న రాజకీయ బలాన్ని చూపి ఈ ప్రతిపాదనను ఆపారు. ఫ్లైఓవర్ లేకున్నా కాసింత కొత్తడిజైన్‌తో బాక్సు పైపు బ్రిడ్జికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హైవే ఎత్తుపెంపు - మనుబోలుకు ముంపు

జాతీయ రహదారి విస్తరణ సందర్భంలో అధికారులకు ముందు చూపు లేనికారణంగా మనుబోలు వాసులకు ముంపు సమస్య ఏర్పడనుంది. దీనికి తోడుగా గ్రామంలోని రైతులు, కూలీలు, పాలాలకు వెళ్లేందుకు కూడా ప్రమాదాలను ఎదుర్కోవలసిన పరిస్థితి ఎదురవ్వబోతూంది. మనుబోలు గ్రామం అప్రోచ్ రోడ్డు సమీపాన హైవే విస్తరణలో భాగంగా రోడ్డును విపరీతంగా ఎత్తు పెంచడంవల్ల వర్షాలు పడినపుడు తమకు వరదముంపు తప్పదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఇక్కడ మంత్రి వేమి ఇచ్చిన విధంగా బాక్సుపైపు బ్రిడ్జి కట్టి సూచనలు కానరానందువల్ల గ్రామస్థులు భయాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2001-02సంవత్సరంలో కురిసిన భారీ వర్షాలకు అప్పుడున్న రోడ్డు ఎత్తుకే ఊళ్లోకి నీరు ప్రవేశించి సుమారు 200 ఇళ్లు ముంపునకు గురయ్యాయి. ఇక్కడ బాక్సు పైపు బ్రిడ్జి నిర్మించినట్లయితే సమస్య చాలావరకు తీరుతుంది. హైవే విస్తరణకు అత్యుతగిలే భూములను రైతుల నుంచి కొనుగోలుచేసినా దీనికి సంబంధించిన నష్టపరిహారాన్నిమాత్రం ఇంకా ఇవ్వలేదు. హైవే ఎత్తువల్ల మనుబోలుకు ఎదురయ్యే ముంపు సమస్యను స్థానికులు ఇటీవల మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లగా, ఆ గ్రామంవద్ద బాక్సుపైపు బ్రిడ్జి ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాని ఈ హామీ అమలయ్యే సూచనలే కనపడడంలేదు.

రాపూరులో మళ్లీ దొంగనోట్లు

రాపూరులో 500రూపాయల దొంగనోట్లు మళ్లీ దర్శనమిస్తున్నాయి. గతంలో ఇక్కడ 500రూపాయల దొంగనోట్లు ప్రింటింగ్ ప్రెస్‌ను హైదరాబాద్ పోలీసులు వచ్చి సీజ్ చేసేంతవరకు ఈ విషయం ఇక్కడి పోలీసులకు కూడా తెలియకపోవడం విశేషం. ఇటీవల రాపూరు వ్యాపారి ఒకరు ఇక్కడి బ్యాంక్ నుంచి 500 రూపాయల నోట్లకట్ట తెచ్చుకొంటే అందులో ఐదు దొంగనోట్లు వుండినాయట. వీటిని ఈవ్యాపారి భయపడి ఎవరికీ చెప్పకుండా కాల్చివేసినట్లు తెలిసింది. బియ్యం, ప్రొవిజన్స్, బ్రాందీ షాపుల వద్ద ఎక్కువ సంఖ్యలో 500 రూపాయల దొంగనోట్లు రాత్రివేళల్లో చేతులు మారుతున్నాయి. బ్యాంకుల్లో సైతం దొంగనోట్లు ఇస్తుంటే తీసుకొంటున్న సిబ్బందిని ఏమి అనాలి? పోలీసులు ఈ వ్యవహారాన్ని ఒకసారి పరిశీలిస్తే బాగుంటుంది.

94మంది కార్యకర్తలకు శిక్షణ

పొదలకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పొదలకూరు, ఎఎస్ పేట, చేజర్ల, కలువాయి మండలాలకు చెందిన 94 మంది అంగన్ వాడి కార్యకర్తలకు శిక్షణ యిచ్చినట్లు సిడిపిఓ పి. విజయలక్ష్మి తెలిపారు. తొలి విడత 46మందికి, రెండవ విడత 48మందికి శిక్షణ యిచ్చామని, పొదలకూరు ప్రాజెక్టు పరిధిలో 126మంది అంగన్‌వాడి కార్యకర్తలను ఎంపిక చేశామన్నారు. పొదలకూరు మండలంలో కొన్నిగ్రామాలలో కార్యకర్తలను, ఆయాలను ఎంపిక చేయాల్సి వుందన్నారు. ఎఎస్‌పేట, కలువాయి, చేజెర్ల మండలాల్లోకూడా కార్యకర్తలను ఎంపిక చేయాల్సివుందని, ఈ నెల 16 నుంచి 126కేంద్రాలలో ఫీడింగ్ సెంటర్లు ప్రారంభిస్తామని విజయలక్ష్మి తెలిపారు.

అక్రమ వ్యాపారాల కేంద్రంగా నాయుడుపేట

నాయుడుపేట పలు అక్రమ వ్యాపారాల కేంద్రంగా తయారయ్యింది. ఈ మధ్య చిట్టమూరు, పెళ్లకూరు, ఓజిలి, దొరవారిసత్రం, వెంకటగిరి మండలాలకు పెద్దమొత్తంలో మంజూరైన పనికి ఆహార పథకం బియ్యం అక్రమ నిల్వ కేంద్రంగా నాయుడుపేట రూపుదిద్దుకొంది. ఇక్కడి మిల్లుల్లో ఈ బియ్యాన్ని సింగిల్ పాలిష్ పట్టించి తమిళనాడుకు యదేచ్ఛగా తరలిస్తున్నారు. దీనికోసం తమిళనాడుకు చెందిన స్మగ్లర్లు, నాయుడుపేట బ్రోకర్లు ఇక్కడ ఆఫీసులు తెరిచారు. ఈ పథకం వల్ల గతంలో సైకిల్‌పై తిరిగే బ్రోకర్లు ఇప్పుడు హీరోహోండా మోటారు సైకిళ్లు, సెల్ ఫోనులు వాడే స్థాయికి ఎదిగారు. ఇప్పటికీ ప్రతినిత్యం 20లోడ్ల పనికి ఆహార పథకం బియ్యం తమిళనాడుకు తరలి వెళ్తున్నాయి.

దీనికి తోడు ఇసుక అక్రమ రవాణా కేంద్రంగా కూడా నాయుడుపేట వర్ధిల్లుతూంది. నాయుడుపేట చుట్టు పక్కల ప్రాంతాల నుంచి 30 నుంచి 40 వరకు ఇసుక లారీలు ప్రతినిత్యం చెన్నై వెళ్తున్నాయి. నిత్యం ఇసుక స్మగ్లర్లతో నాయుడుపేట అమరావతి సెంటర్ కళకళ లాడుతూంది. భూ ఆక్రమణలు కూడా బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఇటీవల ఒక న్యాయవాదికి చెందిన భవనాన్ని, చర్చి స్థలాన్ని, విన్నమాలలోని దేవాలయానికి సంబంధించిన భూమిని కొందరు ఆక్రమించి, స్వంతదారులను నానా తిప్పలు పెట్టారు. జూదం, వ్యభిచారాలు కూడా నాయుడుపేటలో మూడు పువ్వులు ఆరు కాయల్లా దినదిన ప్రవర్ధమానమవు తున్నాయి. పోలీసు, రెవిన్యూ అధికారులు స్మగ్లర్లు, సంఘ విద్రోహ శక్తులకు తమ వంతు చేయూతనందిస్తున్నారు.



శ్రీహరికోట నుంచి ప్రయోగించిన పిఎస్‌ఎల్‌వి-సి4 రాకెట్ విజయవంతమైన సందర్భంలో ఇస్రో ఛైర్మన్ కస్తూరిరంగన్, షార్ డైరక్టర్ నారాయణ, శాస్త్రవేత్త వేదాచలాన్ని అభినందిస్తున్న జిల్లా కలక్టర్ అనంతరాము.

శ్రీ రాజ్ హైరర్స్

కస్తూరిదేవి ఆడిటోరియం, ఆమని గార్డెన్ రెస్టారెంట్ ప్రక్కన,దర్గామిట్ట, నెల్లూరు - 524 003. ఫోన్స్: 637077, 634001, 347077(R)

మా వద్ద షామియానాలు, కుర్చీలు, డైనింగ్ టేబుల్స్, స్టాల్స్, డిన్నర్ ప్లేట్లు, హీటర్లు, హాట్‌బాక్స్‌లు, జంబో షామియానాలు, టైగర్ షామియానాలు, పాత్ర సామానులు సరసమైన ధరలకు బాడుగకు లభించును.

ప్రోగ్రామ్స్ కొరకు ప్రత్యేకంగా చేయించిన వివిపి ఛైర్స్ మా ప్రత్యేకత



ప్రీతి సూరి

ప్రీతి ధనరాజ్



స్నేహా సర్జికల్ క్లినిక్

డా॥ టి.శ్యామ్ సుందర్, M.S., ATLS, ALS (UK)

లాప్రోస్కోపిక్ సర్జన్ (EX. రెసిడెంట్ సర్జికల్ గాస్ట్రో ఎంటరాలజీ, స్విమ్స్)

మా ప్రత్యేకతలు

- పెద్ద ఆపరేషన్ లేకుండా లాపొస్కోపిక్ పద్ధతిలో గాల్‌బ్లాడర్ (పిత్తాశయం), అపెండిక్స్, వ్యారికోసిల్ మరియు ఓవరికీ సంబంధించిన సర్జరీలు.
- కడుపు మరియు పేగుకు సంబంధించిన సమస్యలకు క్రమపద్ధతిలో పరిమితిని తెలుసుకొని ఆపరేషన్ చేయబడును.
- లివర్లు మరియు HEPATOBILIARY (లివరు, పిత్తాశయం) సమస్యలకు ప్రత్యేక చికిత్స

FOR EMERGENCY, CALL 318270 CELL 98492 91604

మానసా ప్లాజా, వెంకటరమణ హోటల్ ప్రక్క వీధి, (ర్లైవ్‌లైన్ పైపు), పొగతోట, నెల్లూరు. ఫోన్: 301346

ప్రజల కోసం - ప్రజల షాపు

మార్కెట్ ధరలకంటే అత్యంత తగ్గింపు ధరలు - ఇది కేవలం `చందన'కే సొంతం

చందన బ్రదర్స్

లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్

జి.టి. రోడ్, ఫోన్: 323420

నెల్లూరు

కంచి పట్టు చీరలు, ధర్మవరం, ఆరణి, గద్వాల్‌పట్టు చీరలు, ఫ్యాన్సీ, శిల్క్, వర్క్, సింథటిక్ శారీస్, వ్యాండలూమ్ కాటన్ చీరలు, సూటింగ్స్ & షర్టింగ్స్, రెడీమేడ్స్, కిడ్స్‌వేర్ చుడీదార్స్, డ్రస్‌మెటీరియల్స్

WE ACCEPT MAJOR BANK CARDS

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.